


# విజయభాను




విశాఖపట్నం, ఆదివారం 16-07-2023 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 47 సంచిక : 244 పేజీలు : 08 వెల : 1 రూపాయి

## 20 నుంచి వర్షాకాల
# పార్లమెంటు సమావేశాలు

- 23 రోజులు, 17 సిట్టింగ్‌లు
- పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి



న్యూఢిల్లీ : పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ఈ నెల 20 నుంచి వచ్చే నెల 11 వరకు జరగనున్నాయి. పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి శనివారం ట్విట్టర్ ద్వారా ఈ సంగతి వెల్లడించారు. 23 రోజులు, 17 సిట్టింగ్‌లు ఉంటాయని ఆయన తెలిపారు. పాత పార్లమెంట్ భవనంలో ప్రారంభమవుతాయి. తరువాత కొత్త భవనానికి మార్చనున్నారు. నూతన పార్లమెంటు భవనాన్ని మే 28న ప్రధాని మోడీ ప్రారంభించిన సంగతి తెలిసిందే. వివాదాస్పద ఉమ్మడి పౌర స్మృతి (యుసిసి) బిల్లు, అలాగే

తరువాయి 2లో..

# మహాద్భుతంగా చందమామ చెంతకు!

- కీలక ఘట్టాన్ని అధిగమించిన చంద్రయాన్ 3
- పనితీరు భేషుగ్గా ఉందంటూ శాస్త్రవేత్తల హర్షాతిరేకాలు



బెంగళూరు / తిరువనంతపురం : జాబిల్లి దిశగా చంద్రయాన్ 3 దూసుకెళ్తోంది. వచ్చే ఆగస్టు 23న చంద్రుడి దక్షిణ ధ్రువంపై సజావుగా ల్యాండయ్యేలా వ్యోమనౌక దిగ్విజయంగా గమ్యం వైపు పయనిస్తోందని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) శాస్త్రవేత్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం మధ్యాహ్నంగా ప్రయోగించిన చంద్రయాన్ 3 పనితీరు భేషుగ్గా ఉందని పేర్కొన్నారు. మలి ఘట్టంలో వ్యోమనౌకలోని థ్రస్టర్లను బెంగళూరులోని ఇస్రో నుంచి మండించారు. అన్ని సజావుగా సాగితే 41 రోజులు ప్రయాణం అనంతరం ఆగస్టు 23న చంద్రుడిపై రోవర్ ప్రజ్ఞాన్ పరుగులు తీయనుంది. చంద్రయాన్ 3 వ్యోమనౌక పనితీరు 'మహాద్భుతం'గా ఉందని విక్రమ్ సారాబాయి అంతరిక్ష కేంద్రం (విఎస్ఎస్‌సి) డైరెక్టర్ ఎస్ ఉన్నికృష్ణన్ నాయర్ చెప్పారు. తిరువనంతపురంలో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ చంద్రయాన్ 3కి అవసరమైన ముందస్తు ఏర్పాట్లన్నీ 'అత్యంత కచ్చితత్వం'తో సమకూర్చారని తెలిపారు. 'నేడు (శనివారం) థ్రస్టర్లను మండించాం. చంద్రయాన్ 3 దిగ్విజయంగానే ముందుకు సాగుతోంది. ఆగస్టు 23న చంద్రుడిపై సజావుగానే దిగుతుంది' అని నాయర్ విశ్వాసం

తరువాయి 2లో..

## ప్రధాని మోదీ కోసం యూఏఈ అధ్యక్షుడు ప్రత్యేక విందు..

దుబాయ్: ఫ్రాన్స్ పర్యటన అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ యూఏఈ కి చేరుకున్నారు. యూఏఈ అధ్యక్షుడు షేక్ మహ్మద్ బిన్ జాయేద్ అల్ నహ్యాన్‌ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ శనివారం అబుదాబి కి చేరుకున్నారు. అధ్యక్ష భవనంలో ప్రత్యేక విందును ఏర్పాటు చేశారు. అయితే, స్థానికంగా సేంద్రీయ పద్ధతిలో పండించిన కూరగాయలతో పూర్తిగా శాకాహార పదార్థాలతో తయారు చేసిన విందును ప్రధానికి వడ్డించారు. గోధుమలు(హరీస్), ఖర్జూర సలాడ్‌లతో పాటుగా మసాలా సాస్, కాల్చిన



# బతుకులు బుగ్గి

## బస్సు ప్రమాదంలో 25 మంది సజీవ దహనం

### రాష్ట్రపతి, ప్రధాని ప్రభృతుల సంతాపం

ముంబయి : మహారాష్ట్రలోని బుల్దానా జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. ప్రైవేటు బస్సుకు నిప్పంటుకోవడంతో 25మంది ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. వారిలో ముగ్గురు చిన్నారులు కూడా వున్నారు. మరో ఎనిమిది మంది గాయాలతో బయటపడ్డారు. బుల్దానా జిల్లాలోని పింపాల్‌కుటా గ్రామం వద్ద శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత 1.26గంటల సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. టైర్ పేలిపోవడంతో వాహనం అదుపు తప్పి పక్కనే ఉన్న విద్యుత్ స్తంభాన్ని, డివైడర్‌ని ఢ కొనడంతో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయని బుల్దానా ఎస్‌పి సునీల్ కదాస్నే తెలిపారు. ఆ సమయంలో బస్సులో 33మంది ప్రయాణికులు వున్నారు. విదర్భ ట్రావెల్స్‌కు చెందిన ఈ బస్సు నాగ్‌పూర్ నుండి పూనేకు

తరువాయి 2లో..

# పారిశుద్ధ కార్మికుల నీయమామక పత్రాలు అందజేత

## నగరాన్ని మరింత పరిశుభ్రత నగరంగా తీర్చిదిద్దండి

### - ఉమ్మడి విశాఖ జిల్లా సమన్వయకర్త, టిటిడి చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి



విశాఖపట్నం **(విజయభాను న్యూస్)** : స్మార్ట్ సిటీగా అభివృద్ధి చెందుతున్న విశాఖ నగరాన్ని మరింత పరిశుభ్రత నగరంగా తీర్చిదిద్దేందుకు నూతనంగా నియమితులైన పారిశుధ్య కార్మికులు బాధ్యతగా పనిచేయాలని ఉమ్మడి విశాఖ జిల్లా సమన్వయకర్త, టిటిడి చైర్మన్ వై వి సుబ్బారెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన హెూటల్ మేఘాలయలో మహా విశాఖపట్నం నగర పాలక సంస్థలో వివిధ కారణాల వలన ఏర్పడిన 482 పోస్టులకు గాను ప్రస్తుతం 119 మందికి ఉద్యోగ నియమాక పత్రాలు నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తో కలిసి అందించారు.

ఈ సందర్భంగా టిటిడి చైర్మన్ మాట్లాడుతూ సుందర విశాఖ నగరాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు పారిశుద్ధ కార్మికుల కీలకమని వారు నిరంతరం నగర పరిశుభ్రతకు పాటుపడుతున్నారని కొనియాడారు. కొత్తగా విధుల్లో చేరిన పారిశుద్ధ కార్మికులు బాధ్యతగా నగర పరిశుభ్రతకు పాటుపడాలన్నారు. అనంతరం నగర మేయర్ మాట్లాడుతూ 482 ఉద్యోగాలకు గాను ప్రస్తుతం 119 మంది అర్హులుగా ప్రకటించడం జరిగిందని వారికి ఉద్యోగ నియమామక పత్రాలు అందించడం జరిగింది అన్నారు. వీరంతా ఈనెల 17వ తేదీ నుండి విధుల్లో చేరుతారని తెలిపారు. వివిధ కారణాల వలన మరణించిన 60 సంవత్సరాలు పైబడి విధుల నుండి తొలగింపబడిన కుటుంబాలను ఆదుకునేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలతో వారి కుటుంబాలలో వెలుగు నింపేందుకు అర్హులైన వారందరికీ ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు.



ఈ కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సత్యవతి, మాజీ మంత్రి భీమిలి శాసనసభ్యులు ముత్తం శెట్టి శ్రీనివాస్, గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్, పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, విఎంఆర్డిఏ చైర్మన్ అక్రమాని విజయనిర్మల, ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు, డిప్యూటీ మేయర్ కట్టమూరు సతీష్, అదనపు కమిషనర్ డాక్టర్ వి.సన్యాసిరావు, ప్రధాన వైద్యాధికారి నరేష్ కుమార్, వైయస్సార్సీపి ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




## జనసేనలోకి వైసీపీ నేత
# ఆమంచి కృష్ణమోహన్



అమరావతి : జనసేనలోకి వైసీపీ నేత ఆమంచి కృష్ణమోహన్ సోదరుడు.. వైసీపీ సీనియర్ నాయకుడు ఆమంచి కృష్ణమోహన్ సోదరుడు ఆమంచి స్వాములు జనసేన పార్టీలో చేరారు. స్వాములకు పవన్ కళ్యాణ్ పార్టీ కండువా కప్పి జనసేన లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. జగన్ సర్కారుపై నిప్పులు చెరిగారు. చీరాల మాజీ ఎమ్మెల్యే, పర్చూరు

తరువాయి 2లో..

# గ్రామస్థాయి నుంచి నిరుద్యోగాన్ని నిర్మూలించాలి





విశాఖపట్నం **(విజయభాను న్యూస్)** : ప్రభుత్వ సలహాదారుడు గాది శ్రీధర్ రెడ్డి గ్రామస్థాయి నుంచి నిరుద్యోగాన్ని నిర్మూలించేందుకు రాష్ట్రంలోని అన్నీ నియోజకవర్గాల్లో స్కిల్ కాలేజీలతో పాటు స్కిల్ హుబ్స్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి దృఢసంకల్పంతో ముందుకు వెళ్తున్నారని ఏపీ ప్రభుత్వ సలహాదారుడు (స్కిల్ ట్రైనింగ్ & జాబ్ ఫెయిర్) గాది శ్రీధర్ రెడ్డి అన్నారు. సొసైటీ ఫర్ ఎంప్లాయ్మెంట్ జనరేషన్ అండ్ ఎంటర్ప్రైస్ (సీడాప్) ఆధ్వర్యంలో శనివారం విశాఖపట్టణంలోని విశాఖడైరీ స్కూల్లో వరల్డ్ యూత్ స్కిల్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికీ గాది శ్రీధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో గ్రామీణ యువతకు శిక్షణ, ఉపాధిలో ఏపీ ప్రభుత్వం ముందంజలో ఉండటం హర్షనీయమన్నారు. ప్రధానంగా రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్న ఇండస్ట్రీస్లో ఎటువంటి మెన్ పవర్ కావాలనే విషయాన్ని ముందస్తుగా గుర్తించి యువతకు ఆయా రంగాల్లో శిక్షణ కల్పించటం ప్రధాన ధ్యేయం అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువతకు నైపుణ్య శిక్షణలో మూడో స్థానం, వారంతా ఆయా రంగాల్లో ఉపాధి పొందటం( ప్లేస్ మెంట్స్)లో రెండో స్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. ఈ విషయాన్ని కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ వెల్లడించిందని చెప్పారు. అదేవిధంగా దిన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన కింద దేశంలోని 27 రాష్ట్రాలు, 4 కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఇప్పటివరకు 14.51 లక్షల మంది గ్రామీణ యువత శిక్షణ పొందితే దీనిలో 8.70 లక్షల మంది ఉపాధి పొందారని శ్రీధర్ రెడ్డి వివరించారు. అనంతరం సీడాప్ సీఈవో ఎం.కె.వి శ్రీనివాసులు మాట్లాడుతూ స్కిల్ సెంటర్స్లో 15 నుంచి 35 ఏళ్ల లోపు పేదకుటుంబాలకు చెందిన గ్రామీణ యువతకు ఈ పథకం ద్వారా ఆయా రంగాల్లో శిక్షణ పొందటానికి అర్హులని తెలిపారు. దీనిలో ఎస్సీలకు 50, మైనార్టిలకు 15, మహిళలకు 33 శాతం చొప్పున శిక్షణలో ప్రాధాన్యత



ఇస్తారని చెప్పారు. దేశంలో 37 రంగాల్లో 877 ప్రాజెక్ట్ అమలు ఏజెన్సీలు (పి.ఐ.ఏ) 2369 కేంద్రాల్లో శిక్షణ ఇస్తున్నట్లు శ్రీనివాసులు వివరించారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకుని ఉద్యోగాల్లో స్థిరపడిన వారిని సన్మానించి అభినందించారు. అదేవిధంగా యువత చెడు మార్గాలు వైపు వెళ్ళకుండా శిక్షణ పొందుతున్న విద్యార్థులు వేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం.ఎస్.శోభారాణి, జె.డి.ఏం కళ్యాణి, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సి.సి. డ్రైన్ లకు శంకుస్థాపన చేసిన నగర మేయర్



విశాఖపట్నం **(విజయభాను న్యూస్)** : నగరంలో మౌలిక వసతుల కల్పనే ప్రధాన ధ్యేయంగా వైయస్సార్ పార్టీ పనిచేస్తున్నట్లు నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శనివారం ఆమె రెండవ జోన్ 13 వ వార్డు పరిధిలోని ఎర్నె దుర్గా నగర్లో 16 లక్షల రూపాయలతో సి.సి. కాలువల నిర్మాణానికి తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అక్రమాని విజయనిర్మల, వార్డ్ కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగరంలో మౌలిక వసతుల కల్పనే ప్రధాన ధ్యేయంగా వైఎస్ఆర్సిపి పార్టీ పనిచేస్తుందని, దేశంలోనే విశాఖ నగరాన్ని అభివృద్ధి పథంలో నిలిపేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. 13వ వార్డులో కార్పొరేటర్ విన్నపం మేరకు ఇప్పటికే ఎన్నో సంక్షేమ కార్యక్రమాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని నేడు 16 లక్షల రూపాయలతో సి.సి. కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తామన్నారు. పనులు వెంటనే మొదలుపెట్టి నిర్ణీత సమయానికి పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జివిఎంసి ఇంజనీరింగ్ అధికారులు, సచివాలయ కార్యదర్శిలు, వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దక్షిణ మధ్య రైల్వే పరిధిలో పలు రైళ్లు రద్దు, దారి మళ్లింపు



విజయవాడ: విజయవాడ డివిజన్లో భద్రతా పనుల కారణంగా పలు రైళ్లను రద్దు చేయగా, మరి కొన్నింటిని దారి మళ్లించినట్టు దక్షిణమధ్య రైల్వే అధికారులు తెలిపారు. ఈ నెల 17 నుంచి 23 వరకు కాకినాడ-విశాఖ ప్యాసింజర్ స్పెషల్ ట్రైన్ రద్దు చేశారు. ఈ నెల 17 నుంచి 23 వరకు రాజమండ్రి-విశాఖ ప్యాసింజర్ రద్దు. ఈ నెల 23 వరకు విశాఖ-విజయవాడ ఉదయ్ ఎక్స్ప్రెస్ రద్దు చేసినట్లు తెలిపారు. ఈ నెల 18, 21, 22న ధన్బాద్-అలెప్పీ బొకారో ఎక్స్ప్రెస్ దారి మళ్లించనున్నట్లు తెలిపారు. ఈ నెల 21న టాటానగర్-ఎస్ఎంవీ బెంగళూరు ఎక్స్ప్రెస్ దారి మళ్లింపు. ఈ నెల 22న టాటానగర్-ఎస్ఎంవీ బెంగళూరు ఎక్స్ప్రెస్ దారి మళ్లించనున్నారు. మొత్తం 12 రైళ్లను రద్దు చేయగా, 4 రైళ్లను దారి మళ్లించారు. మరో రెండు రైళ్లను పాక్షికంగా దారి మళ్లించినట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు వెల్లడించారు.

## రీసర్వే ప్రక్రియ వేగవంతం చేయాలి

### -అదనపు సిసిఎల్ఎ ఇంతియాజ్ అహ్మద్



విశాఖపట్నం , **(విజయభాను న్యూస్)** : రీసర్వే ప్రక్రియ ప్రభుత్వ నిర్దేశిత సమయంలోగా పూర్తి చేసేందుకు కృషి చేయాలని అదనపు సిసిఎల్ఎ ఇంతియాజ్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలో జరుగుతున్న రీసర్వే ప్రగతి గూర్చి జాయింట్ కలెక్టర్ కె.యస్ విశ్వనాథన్ మరియు సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు సీసీఎల్ఎ ఇంతియాజ్ అహ్మద్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన గడువు అనగా ఆగస్టు 2023 నెలాఖరులోగా రీసర్వే పనులు పూర్తి చేయాలని తహశీల్దార్లు మరియు సర్వే సిబ్బందికి ఆదేశించారు. వివిధ కార్యకలాపాల సమయంలో రీసర్వే సిబ్బంది ఎదుర్కొంటున్న సాంకేతిక సమస్యలు, సాఫ్ట్వేర్ సమస్యలు మరియు ఇతర సమస్యల గురించి చర్చించారు. ఇటీవల కాలంలో రెవెన్యూ శాఖ ద్వారా అసైన్మెంట్ భూములు మరియు సర్వీస్ ఇనాం భూములు గూర్చి ప్రభుత్వం పేద ప్రజలకు ఉపయోగపడే విధంగా సంస్కరణలు చేపట్టినదని త్వరలోనే వాటికీ సంబందించిన ఉత్తరువులు ఇవ్వనున్నట్లు తెలిపారు. సదరు చట్టాలపై ప్రజలలో అవగాహన కల్పించాలని RDO మరియు తహసిల్దార్లకు సూచించారు.

జాయింట్ కలెక్టర్ కె.యస్ విశ్వనాథన్ జిల్లాలో కొనసాగుతున్న రీసర్వే యొక్క ప్రగతిని గ్రామ, మండలాల వారీగా జిల్లాలో నిర్ణయించబడిన లక్ష్యాలను, పూర్తి చేసిన లక్ష్యాలను అదనపు సిసిఎల్ఎ కు వివరించారు. ఫేస్ II దశలో జిల్లాలో 50 గ్రామాల ORI (Orthorectified Radar Image) మ్యాప్లను సర్వే అఫ్ ఇండియా నుండి సప్లై చేయబడ్డాయన్నారు. VS లాగిన్లు, VRO లాగిన్లు, తహశీల్దార్ల లాగిన్లు మరియు డేటా ఎంట్రీకి సంబంధించిన సమస్యలను అదనపు సిసిఎల్ఎ వారికి దృష్టికి తీసుకువచ్చారు. QGIS సాఫ్ట్వేర్లో వెక్టరైజ్ చేయబడిన డేటా క్రాష్ కావడం గురించి సర్వే అసిస్టెంట్ డైరెక్టర్ వివరించారు. అదనపు సీసీఎల్ఏ త్వరలోనే అన్ని సమస్యలను పరిష్కరిస్తామన్నారు.

ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస రావు, ఆర్డీఓ లు బాస్కర్ రెడ్డి, హుస్సేన్ సాహెబ్, సర్వే అసిస్టెంట్ డైరెక్టర్ సూర్యరావు , విశాఖపట్నం, భీమునిపట్నం, ఆనందపురం, పద్మనాభం, పెందుర్తి మండలాల్లోని తహశీల్దార్లు, రీసర్వే డీటీలు, మండల సర్వేయర్లు పాల్గొన్నారు.

# మహాద్భుతంగా చందమామ చెంతకు!

వ్యక్తం చేశారు. ఈ నెల 14న మధ్యాహ్నం 2.35 గంటలకు తిరుపతి జిల్లా సతీష్ దావన్ అంతరిక్ష కేంద్రం నుంచి దూసుకెళ్లిన ఎల్వీఎం3 - ఎం4 వ్యోమనౌక చంద్రయాన్-3ని 17 నిమిషాల్లోనే లక్షిత కక్ష్యలో విజయవంతంగా ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే.

## 20 నుంచి వర్షాకాల

# పార్లమెంటు సమావేశాలు

ఢిల్లీ ఆర్డినెన్స్ స్థానే బిల్లును ప్రభుత్వం ఈ సమావేశాల్లో ప్రవేశపెట్టే అవకాశముంది.

కేంద్ర పౌర స్మృతిపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ జూలై 3న సమావేశం కానున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్లమెంటరీ స్ట్రాటజీ గ్రూప్ సోనియా నివాసంలో శనివారం సమావేశం అయింది. యుసిసిపై చర్చలో ఎలాంటి వైఖరి తీసుకోవాలనే దానిపై ఇంతవరకు ఊగిసలాట ధోరణినే ప్రదర్శించింది.

ప్రధాన సమస్యలైన ద్రవ్యోల్బణం, ధరలు పెరుగుదల, నిరుద్యోగం, మణిపూర్లో పరిస్థితి వంటి అంశాల నుంచి ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తోందని ప్రతిపక్షాలు విమర్శించాయి. యుసిసి అమలు వల్ల గిరిజన సంస్కృతి, సంప్రదాయాలపై తీవ్ర ప్రభావం పడుతుందని ఛత్తీస్గఢ్ ముఖ్యమంత్రి భూపేష్ బఘేల్ వ్యాఖ్యానించారు. మత కోణంలో నుంచి సమాజాన్ని రెండుగా చీల్చేందుకు ఉద్దేశపూర్వకంగానే బిజెపి యుసిసి చర్చ లేవనెత్తిందని ఆయన విమర్శించారు. ప్రతిపక్షాలు లేవనెత్తుతున్న కీలకమైన అంశాలపై చర్చకు ప్రభుత్వం ఈ సారైనా అనుమతినిస్తుందని తాము ఆశిస్తున్నామని కాంగ్రెస్ ఎంపి జైరాం రమేశ్ అన్నారు. పార్లమెంటులో ప్రాతినిధ్యం ఉన్న అన్ని రాజకీయ పార్టీలకు కొత్త భవనంలో కార్యాలయాలను కేటాయించారు . ముఖ్యమైన డిపార్ట్మెంట్ల కార్యాలయాలను కొత్త పార్లమెంటు భవనానికి తరలించే ప్రక్రియ మొదలైంది.

## ప్రధాని మోదీ కోసం యూఏఈ అధ్యక్షుడు ప్రత్యేక విందు..

కూరగాయలను స్టార్టర్లుగా అందించారు. ఈ విందుకు విచ్చేసిన ప్రముఖులకు క్యాలీఫ్లవర్, క్యారెట్ తందూరి, నల్ల పప్పు, హరీస్లను ప్రధానంగా వడ్డించారు. వీటితో పాటు స్థానికంగా పండించిన పండ్లను కూడా అందించారు. ఈ వంటకాల్లో వాడిన నూనె కూడా కూరగాయలతో తయారు చేసిందేనట. ఈ విందులో పాలు, గుడ్డుతో తయారు చేసిన పదార్థం లేదని తెలుస్తోంది.

నవజాత శిశువుల ఆకలి తీర్చిన అమ్మకు గిన్నిస్ రికార్డ్

మానవ జాతి చరిత్ర గతిని మార్చిన పద్దెనిమిదో శతాబ్ది ఫ్రెంచ్ విప్లవ ప్రతీకగా ప్రతి ఏటా జులై 14న జరిగే ఫ్రాన్స్ జాతీయ దినోత్సవం ఈసారి భారతీయతను సంతరించుకుంది. శుక్రవారం పారిస్లో అట్టహాసంగా జరిగిన ఈ వేడుకలకు భారత ప్రధాని నరేంద్ర మోదీ గౌరవ అతిథిగా హాజరైన విషయం తెలిసిందే.

## జనసేనలోకి వైసీపీ నేత

# ఆమంచి కృష్ణమోహన్

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్ఛార్జి ఆమంచి కృష్ణమోహన్ సోదరుడు ఆమంచి శ్రీనివాసరావు (స్వాములు) శనివారం జనసేన పార్టీలో చేరారు. మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమంచి స్వాములుకు అధినేత పవన్ కళ్యాణ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇటీవల చీరాల నియోజకవర్గంలో జనసేన పార్టీ తరఫున స్వాములు ఫొటోతో కూడిన ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం చర్చనీయాంశమైంది. ఈ నేపథ్యంలో శనివారం స్వాములు జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. చీరాల నుంచి ఆమంచి స్వాములు జనసేన పార్టీలో చేరడం చాలా సంతోషంగా ఉందన్నారు. తాను చీరాలలో పెరిగిన వాడినే అంటూ ఆ ప్రాంతంలో పేటల పేర్లను పవన్ కళ్యాణ్ చదివి వినిపించారు. ఆమంచి శ్రీనివాసులను మనస్ఫూర్తిగా జనసేనలోకి ఆహ్వానిస్తున్నానని చెప్పారు. కార్యకర్తలకు అండగా నిలబడే నాయకుడు.. కష్టం వస్తే నేను ఉన్నా అని నిలబడే వ్యక్తి.. స్వాములు రాకతో ప్రకాశం, గుంటూరు, కృష్ణా జిల్లాల్లో జనసేనకు బలం వచ్చినట్టే అని అన్నారు. ఆమంచి కుమారుడు రాజేంద్ర కూడా జనసేన పార్టీలో చేరడం యువత మార్పుకు చిహ్నమన్నారు.

# బతుకులు బుగ్గి

వెళ్తుండగా ఈ ఘోరం జరిగిపోయింది. గాయపడిన వారి పరిస్థితి నిలకడగా వున్నట్లు తెలుస్తోంది. బస్సులో మంటలు వ్యాపించగానే కిటికీ అద్దాలు పగలగొట్టి ఏడుగురు బయటకు దూకేశారని పోలీసులు తెలిపారు. మంటల్లో పూర్తిగా దగ్ధమై పోయిన వారిని గుర్తించడం ఇప్పుడు పెద్ద సవాలుగా మారిందని పోలీసు అధికారులు వ్యాఖ్యానించారు. బస్సు ఎడమ వైపునకు బోల్తా పడిందని, తలుపు పూర్తిగా కాలిపోవడంతో తప్పించుకునే మార్గం లేకుండా పోయిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. 'మంటల్లో చిక్కుకుని వారు ఆర్తనాదాలు చేస్తూ, కాలి బూడిదైపోవడం అంతా మా కళ్ళముందే జరిగినా ఏం చేయలేని నిస్సహాయస్థితిలో ఉండిపోయామని' ప్రత్యక్ష సాక్షులు చెప్పారు. డీజిల్ ట్యాంక్ లేదా ట్యాంక్కు డీజిల్ సప్లయి చేసే పైపు గానీ పేలిపోయి వుండవచ్చని బాధితులను ఆదుకోడానికి వచ్చిన న్యాయవాది సందీప్ చెప్పారు. అంతా కన్నుమూసి తెరిచేలోగానే జరిగిపోయింది. ఏం జరుగుతోందో అర్థం చేసుకునేలోపు జరగాల్సిన అనర్థం జరిగిపోయందని ఈ ప్రమాదం నుండి బయటపడిన వారు చెప్పారు. చేతులతో గట్టిగా బాది అద్దాలు పగలగొట్టి బయటకు దూక్టేశామని వారు చెప్పారు.

రాష్ట్రపతి, ప్రధాని ప్రభృతుల సంతాపం

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోడీ సహా పలువురు నేతలు ఈ ప్రమాదం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మరణించిన వారికి సంతాపం తెలియచేస్తూ వారి కుటుంబాలకు సానుభూతి తెలియజ్జేశారు. ఈ వార్త వినగానే తన హృదయం కలిచివేసిందని రాష్ట్రపతి ట్వీట్ చేశారు. బస్సు ప్రమాదంలో మృతి చెందిన వారి పిల్లలకు రూ.2లక్షలు, గాయపడిన వారికి రూ.50వేలు ఎక్స్గ్రేషియాను ప్రధాని ప్రకటించారు.

మహారాష్ట్ర ప్రభుత్వం రూ. 5లక్షలు ఎక్స్గ్రేషియా

జరిగిన దుర్ఘటన పట్ల ముఖ్యమంత్రి ఏక్నాథ్ షిండే తీవ్ర విచారం వెలిబుచ్చారు. మరణించినవారి కుటుంబానికి రూ.5లక్షలు ఎక్స్గ్రేషియా ప్రకటించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి, తక్షణమే విచారణ జరపాల్సిందిగా వారిని అదేశించారు. డిప్యూటీ ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ కూడా బాధిత కుటుంబాలకు సానుభూతి తెలియచేశారు.

డిఎన్ఏ పరీక్షలతో గుర్తింపు

గుర్తు పట్టడానికి వీల్లేకుండా కాలిపోయినందున డిఎన్ఎ పరీక్షలు నిర్వహించి తద్వారా గుర్తించాలని అధికారులు నిర్ణయించారు. డిఎన్ఎ గుర్తింపు ముగిసిన వెంటనే మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు అందచేస్తామని బుల్దానా జిల్లా కలెక్టర్ డాక్టర్ హెచ్.పి.తుముడ్ తెలిపారు.

టైర్ బరస్ట్, అతి వేగం కారణం కాకపోవచ్చు : ఆర్టిఓ నివేదిక

బస్సు ప్రమాదానికి కారణం టైరు పేలిపోవడం కాకపోవచ్చని అమరావతి ప్రాంతీయ రవాణా కార్యాలయం (ఆర్టిఓ) ఒక నివేదికలో పేర్కొంది. టైరు పేలిపోయిందనడానికి అక్కడ ఎలాంటి ఆధారాలు లేవని అంది. టైర్ పేలిపోతే రబ్బరు ముక్కలు కానీ, టైర్ ఈడ్చుకుపోయినట్టు ఎలాంటి ఆనవాలు కానీ లేవని పేర్కొంది.

# ప్రధానోపాధ్యాయుల మరియు మండల విద్యాశాఖ అధికారుల సమీక్షా సమావేశం

## ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ డాక్టర్ ఏ.మల్లికార్జున







విశాఖపట్నం, విజయభాను న్యూస్ : విశాఖ వ్యాలీ పాఠశాలలో జిల్లా విద్యాశాఖ అధికారిణి చంద్రకళ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో గౌరవ జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ డాక్టర్ ఏ. మల్లికార్జున ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రధానోపాధ్యాయులకు మరియు మండల విద్యాశాఖ అధికారులకు దిశానిర్దేశం చేయడం జరిగింది పిల్లలకు కేవలం పాఠ్యాంశాలే కాక వారి సమగ్ర మూర్తిమత్వ అభివృద్ధికి దోహదపడేలా ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని ఆయన హితవు పలికారు విద్యార్థులలో ఏ అంశంలో వెనుకబాటు ఉంది అన్నది గుర్తించి ప్రతి విద్యార్థి పైన ప్రత్యేక దృష్టితో శ్రద్ధతో వారిని అభివృద్ధి పనులు తీసుకువచ్చేలా కృషి చేయాలని సూచించారు. కేవలం పదవ తరగతి మాత్రమే కాక అన్ని తరగతులు విద్యార్థుల సామర్థ్యాలపైన ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన అన్నారు నాడు నేడు పనులలో నాణ్యతకు పెద్దపేట వేస్తూ పనులను తరగతి పూర్తి చేయాలని ఆదేశించారు. జగనన్న గోరుముద్ద కార్యక్రమములో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని ఆయన మండల విద్యాశాఖ అధికారులు ఆదేశించారు రాబోయేది వర్షాకాలం కాబట్టి, ప్రైవేట్ మేనేజ్మెంట్ పాఠశాలలతో సహా అన్ని పాఠశాలల శిథిల భవనాల్లో పిల్లలు లేకుండా జాగ్రత్త పడాలని అదేవిధంగా సీజనల్ వ్యాధుల పట్ల పిల్లలను అప్రమత్తం చేయాలని ఆయన సూచించారు కౌమార దశకు చేరుకున్న ఆడపిల్లల పట్ల మగ పిల్లల పట్ల ప్రత్యేకతను చూపాలని అన్నారు పిల్లవాడు బడిలో అడుగుపెట్టిన దగ్గర నుంచి లాంగ్ బెల్ వరకు పిల్లల భద్రత బాధ్యత ప్రధానో పాధ్యాయుని దేనిని అలసత్వం వహిస్తే క్షమించబోనని హెచ్చరించారు. పిల్లలలో ఖచ్చితంగా ఆటపాటలను ప్రోత్సహించాలని ఆటల సమయంలో ఏ పిల్లవాడు తరగతి గదిలో ఉండరాదని ఆయన సూచించారు అదేవిధంగా 100% పిల్లల నమోదు పాఠశాలలో జరగాలని ఈ సంవత్సరం పదో తరగతి ఫలితాల్లో జిల్లా ప్రథమ స్థానంలో ఉండడానికి కృషి చేయాలని ఆయన దిశా నిర్దేశం చేశారు అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారిణి శ్రీమతి చంద్రకళ గారు విద్యా విషయాల పైన మరియు విద్యేతర అంశాల పైన సమీక్షించారు టీచర్ డైరీ, నోట్స్, లెసన్ ప్లాన్, టిఎల్ఎం ఖచ్చితంగా ఉండాలన్నారు.ప్రతి విద్యార్థి కి తరగతి సామర్థ్యాలు వచ్చేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయుని పైన ఉందని ఆ రకంగా పర్యవేక్షణ చేయాల్సిన బాధ్యత ప్రధానోపాధ్యాయునిదేనని అన్నారు. నూతనంగా వస్తున్న ఐఎఫ్పీ లను సమర్థవంతంగా వినియో గించాలన్నారు పిల్లలకు ద్వాదశ నైపుణ్యాలు షోడస నైపుణ్యాలు వచ్చి ఉండాలని అదేవిధంగా ప్రతి పాఠశాలలోనూ సబ్జెక్టు క్లబ్ ఏర్పాటు చేయాలని, లైబ్రరీ మరియు లాబరేటరీలను పూర్తి స్థాయిలో వినియోగించాలని ఆమె అన్నారు. వ్యాయామ ఉపాధ్యా యులు పాఠశాలలో కచ్చితంగా క్రీడలకు ప్రాముఖ్యత ఇవ్వాలని యోగా చేయించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, విశాఖపట్నం డిప్యూటీ ఈవో గౌరీ శంకర్ ఇతర అధికారులు 11 మండలాల మండల విద్యా శాఖ అధికారులు ప్రధానో పాధ్యాయులు హాజరయ్యారు.

# ఫార్మా కంపెనీ లలో తక్షణమే మత్స్యకారులకు ఉద్యోగాలు కల్పించండి : హైకోర్టు అదేశం



పరవాడ, విజయభాను న్యూస్ : మండలంలోని మత్యకారులకు పార్మసిటిలో నాలుగు వారాల్లోగా ఉద్యోగాలు కల్పించ వలసినదిగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆర్డర్ ఇచ్చిందని, హైకోర్టు వారి ఇచ్చిన ఆర్డర్ అమలు చేయాలని శుక్రవారం పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ ను ముత్యాలమ్మ పాలెం సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలు కలిసి హైకోర్టు ఆర్డర్ కాపీలు సమర్పించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు వారు మాట్లాడుతూ కంపెనీ యాజమాన్యాలు తో మాట్లాడి మత్స్య కారులకు ఉపాధి కల్పించుటకు తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో... పరవాడ మండల ఎంపిపి పైయిల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు, వైసిపి నాయకులు బోంది అచ్చిబాబు, మండల కోఆప్షన్ సభ్యులు మైలపల్లి అప్పన్న, మాజీ కోఆపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ సూరాడ ముత్యాలరావు, వైసిపి మాజీ మండల అధ్యక్షులు బోద్దపు చిన్నారావు, మండల సచివాలయం కన్వీనర్ వెన్నెల సన్యాసిరావు, మండల వైసిపి యువజన విభాగ అధ్యక్షులు భాస్కర్ రావు, మాజీ వైస్ సర్పంచ్ కూంద్రపు కృష్ణంనాయుడు ,మత్స్యకార నాయకులు దూడ నూకాలు, చింతకాయల దేముడు , ఇతర మత్స్యకార నాయకులు పాల్గొన్నారు.

# క్రీడారంగానికి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత నిస్తుంది



గాజువాక (విజయభాను న్యూస్) : క్రీడారంగానికి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత నిస్తుందని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. 75వ వార్డు దుర్గవానిపాలెం ఎంపీపీ స్కూల్ దగ్గర సత్య హెల్త్ కేర్ జిమ్ ను ప్రారంభించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గాజువాక శాసనసభ్యులు తిప్పలనాగిరెడ్డి పాల్గొని ప్రారంభించారు. అనంతరం జిమ్ కోచ్ డా.ఎస్ రాజారావు పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ ఉక్కు రాజారావు బాడీ బిల్డర్స్ ని ఎంతోమందిని తయారు చేసి స్టేట్ కి నేషనల్ కి పంపించారన్నారు. నా చేతులు మీదుగా జిమ్ ప్రారంభించడం రాజారావు పుట్టినరోజు వేడుక చేయడం నాకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. మాట్లాడుతూ రాజారావు మీలాగే స్టేట్ కి నేషనల్ కి ఎంతో మందిని తయారు చేసి పంపించి మన విశాఖపట్నం గాజువాక నియోజకవర్గానికి మంచి పేరు తేవాలి అన్నారు. మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా జిమ్ చేసి ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. రాజారావు ఎంతోమందిని బాడీ బిల్డర్ ని నేవి ఉద్యోగుల్ని. ఆర్మీ ఉద్యోగుల్ని. సినిమా యాక్టర్లు. జిమ్ కోచులు. స్టేట్ బాడీ బిల్డర్ వెయిట్ లిఫ్టర్స్, జాతీయ బాడీ బిల్డర్స్ వెయిట్ లిఫ్టర్స్ ను తయారు చేసిన ఘనత రాజారావు కే దక్కిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే లు తిప్పల గురుమూర్తి రెడ్డి,చింతలపూడి వెంకటరామయ్య, వైఎస్ఆర్సిపి గాజువాక ఇంచార్జి దేవన్ రెడ్డి, కార్పొరేటర్లు తిప్పల వంశి రెడ్డి, పులి లక్ష్మీబాయి,నరసింహ పాత్రుడు, నాయకులు, కార్యకర్తలు, బాడీ బిల్డర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప ముఖ్యమంత్రి కి వినతి పత్రం ఇచ్చిన

## విశాఖ జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ సుభద్ర

సాలూరు, విజయ భాను న్యూస్ : ఉప ముఖ్యమంత్రి మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్న దొర కు ఉమ్మడి విశాఖపట్నం జడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర విజయవాడ క్యాంపు కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలో ఉన్న మత్స్యకార్లు సంబంధించిన సమస్యలను వివరించారు. అల్లూరి జిల్లాలో మత్స్య కార్లు జీవనం విధానము, వారి ఎదుర్కొన్నటువంటి సమస్యలు, డుడుమా జలపాతం పరివాహక ప్రాంతాలైన హుకుంపేట, పెదబయలు, ముంచంగిపుట్టు మండలాలలో జీవనం సాగిస్తున్న మత్స కారులకు వలలు బోట్లు అందించాలని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర కోరారు. నదీ పరివాహక ప్రాంతంలో ఒక గ్రామం నుంచి ఇంకో గ్రామానికి వెళ్లడానికి మరబోట్లే ఆధారము అని తెలిపారు. మర బోట్లుపై వెళ్లడం వల్ల ప్రాణహాని ఉందని మత్స్యకారులకు హానికరంగా ఉంటుందని అందుకుగాను, మత్స్యకారులకు వలలు, బోట్లు, చేపల వేటకు సరుకు రవాణాకు సరిపడే బోట్లు అందించాలని కోరినట్లు తెలిపారు అని ముఖ్యమంత్రి రాజన్న దోర సాలూరు పత్రికా ప్రకటన ద్వారా విలేకరులుకు తెలియజేశారు.



# పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

## గొన్న కళాశాలలో స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమం



పరవాడ (విజయభాను న్యూస్) : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ జివి ఎం సీ అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ కుమార్ కోరారు.శుక్రవారం స్థానిక గొన్న కళాశాల లో స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా జివి ఎం సీ అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ కుమార్ హాజరైనారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ విశాఖపట్టణం పరిశుభ్రత , అభివృద్ధి కోసం జీ వి ఎం సీ ఎంత కృషి చేస్తుందో తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షణ్ 2023: నగరాల పరిశుభ్రతపై క్షేత్రస్థాయి సర్వేలు గురించి వివరించారు. ప్రతి పౌరులు కూడా నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. గొన్న కళాశాల సెక్రెటరీ గొన్న హెమ్ చంద్ నాయుడు మాట్లాడుతూ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి పౌరుని బాధ్యతని తెలిపారు. జీవీఎంసీ మన నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి ఎంతో కృషి చేస్తుందని తెలిపారు వివిధ ప్రాజెక్టులు కూడా నిర్వహిస్తుందని వివరించారు. మునుపటికి ప్రస్తుతానికి మన నగరంలో చాలా అభివృద్ధి జరిగిందని దీనికి జీవీఎంసీ వారి కృషి ఎంతో ఉందని తెలిపారు.ఈ కార్యక్రమం లో జీవి ఎం సీ – 6 సీనియర్ శానిటరీ ఇనస్పెక్టర్ రామారావు జీ వీఎం వి –6 సీనియర్ శానిటరీ ఇన్సెక్టర్ సీతారాం, వార్డు సెక్రెటరీ, స్టాఫ్ కూడా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గొన్న కళాశాల ప్రిన్సిపల్ పి.ఎస్.ఎన్ మూర్తి, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వ్యక్తిత్వ వికాసమే విద్య లక్ష్యం




ములగాడ (విజయభాను న్యూస్) : వ్యక్తిత్వ వికాసమే విద్య లక్ష్యం అని సెయింట్ ఆన్స్ కళాశాల హిందీ అధ్యా పకురాలు, జాతీయ సేవా పథకం పూర్వ ప్రోగ్రాం అధికారి ఎ.ఆదిలక్ష్మి అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో గత మూడు రోజులుగా జరుగుతున్న మహిళా సాధికారత తరగతుల్లో ఆమె వ్యక్తిత్వ వికాసం పై ప్రత్యేక ప్రసంగం చేస్తూ– ప్రతి ఒక్కరూ సానుకూల దృక్పథాన్ని కలిగి ఉండాలని, అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, తమ బలాలను మరియు బలహీనతలను గుర్తించి నడుచుకోవాలని అన్నారు. బలాలకు నిరంతరం పదును పెట్టుకోవాలని, బలహీనతలను అధిగమించాలని, అప్పుడే విజయం సాధించగలమని అన్నారు. సమావేశంలో సమయపాలన ప్రాధాన్యతపై శివరంజిని ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. అనంతరం మూడు రోజులుగా జరుగుతున్న శిక్షణా తరగతుల ముగింపు సమావేశం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా మాట్లాడుతూ– డాక్టర్ దుర్గాబాయి దేశ్ ముఖ్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ శిక్షణా తరగతులు జరగడం అభినందనీయమని అన్నారు. సదస్సులో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి ప్రశంసా పత్రాలను అందించారు.

ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను పంపిణీ చేశారు. సమావేశంలో డాక్టర్ దుర్గాబాయి దేశ్ ముఖ్ జీవిత చరిత్రపై జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి ప్రసంగించారు. సమావేశంలో రిసోర్స్ పర్సన్స్ గా వ్యవహరించిన అధ్యాపకులు అంజలీదేవి, ప్రశాంతి ,ప్రేమలత తదితరులు మాట్లాడారు. విద్యార్థినులు సెమినార్ ప్రాధాన్యతపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

# తాడి తరలింపు పై ఎమ్మెల్యే అదీప్ సమావేశం



పరవాడ (విజయభాను న్యూస్) : పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ క్యాంప్ కార్యాలయంలో తాడి గ్రామం తరలింపు గురుంచి ఎమ్మెల్యే అన్నం రెడ్డి అదీప్ రాజ్ సమావేశం నిర్వహించారు..తాడి గ్రామం తరలింపు నకు ప్రభుత్వం అన్ని కార్యక్రమాలు సిద్ధంచేస్తున్నట్లు ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెప్పారు.ఈ సమావేశం లో పాల్గొన్న పరవాడ తహశీల్దారు కనకారావు ని గతంలో తాడి తరలింపు నకు కేటాయించిన భూమిని సిద్ధం చేయమని,జంగిల్ క్లియరెన్స్ చేసి, సర్వే పనులులను పూర్తి చేసి,ఒక్కొక్క కుటుం బానికి 5 సెంట్లు చొప్పున ప్లాట్లు గా విభజించి లే అవుట్ తయారుచేసి తాడి గ్రామస్థులకు కేటాయించడానికి త్వరగా పనులు పూర్తి చేయాలని అతి త్వరలోనే తాడి తరలింపునకు అవసర మయ్యే నిధులు కేటాయిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు వస్తాయని ఎమ్మెల్యే తెలిపారు.. గురు వారం విజయ వాడ లో ముఖ్య మంత్రి కార్యా లయంలో సి.ఎం కార్యదర్శి దనుంజయరెడ్డి తో ఈ విషయం చర్చించినట్లు,అతి త్వరలోనే అది ,కారికంగా తాడి తరలింపునకు సంబంధించి నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రభుత్వ ఉత్తర్వులు ఇస్తామని దనుంజయరెడ్డి హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు..

.ఈ సమావేశంలో రాష్ట్ర సి.ఈ.సి సభ్యులు పైలా శ్రీనివాసరావు ,రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఈ డైరెక్టర్ దలాయి నదియా, కోమటి సూరిబాబు, గొన్నరమణ, గోవింద రాజు, నీలకంఠరావు తాడి వైసిపి నాయకులు, కార్యకర్తలు, ఎమ్మార్వో కనకారావు, వీఆర్వో అప్పారావు తదితరుల పాల్గొన్నారు...

# విజయభాను సంపాదకీయం

## అందుకుందాం జాబిల్లి

చందమామ రావే..జాబిల్లి రావే అంటూ లాలి పాడని గడప తెలుగునాట ఉండదంటే అతిశయోక్తి కాదు. తరతరాలుగా గొంతెత్తి పాడుతున్నా..చందమామ దరికి చేరింది లేదు..అందుకే చందమామ దగ్గరికి మనమే పయన మవుతున్నాం. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ సంకల్పించిన ఈ బహుదూరపు గమ్యానికి 2008లో చంద్రయాన్ 1తో 'మేమొస్తున్నాం..' అంటూ నెలరేడుకి హాయి చెప్పివచ్చాం. 2019లో మలి ప్రయత్నంలో జాబిల్లికి దగ్గరగా వెళ్లినట్టే వెళ్లి ఒక్క అడుగు దూరంలో నిలిచిపోయాం. ఇప్పుడు మళ్లీ బాటలో కుదుపులేవీ లేకుండా సజావుగా చందమామ చేరేందుకు సకల సాంకేతిక హంగులు పోదిపర్చుకుని చంద్రయాన్ 3 దిగ్విజయంగా దూసుకెళ్లింది. 2019లో చంద్రయాన్ 2 విఫలం కావడంతో నాటి ఇస్రో ఛైర్మన్ శివన్ కంటతడి పెట్టిన వైనం ఇంకా కళ్ల ముందు కదలాడుతూనేవుంది. శుక్రవారం చంద్రయాన్ 3 నింగిలోకి నిప్పులు చెరుగుతూ దూసుకెళ్తుంటే కోట్లాది కొత్త ఆశలు చిగురించాయి. శాస్త్రవేత్తల నిరంతర కృషి, అకుంఠిత దీక్షా పట్టుదల అభినందనీయం. ఓటమికి కుంగిపోకుండా సాధించాలన్న తపనతో అనతికాలంలోనే మరో బృహత్తర ప్రయోగానికి సంకల్పించడం ఆషామాషీ కాదు. ఇప్పుడు చందమామను దక్షిణ ధ్రువంపై రోవర్ 'ప్రజ్ఞాన్' ఎప్పుడెప్పుడు ముద్దాడుతుందా! అని భారతావని ఎదురు చూస్తోంది. శ్రీహరి కోట నుంచి నింగిలోకి ఎగిసిన చంద్రయాన్ 3 చంద్రుడి దగ్గరకు చేరడానికి సుమారు 40 రోజుల సమయం పడుతుంది. చంద్రయాన్ 2 ప్రయోగం 2019 జులై 22న ప్రారంభం కాగా 2019 సెప్టెంబరు 6న విక్రమ్ ల్యాండర్ నుంచి చంద్రునిపై దిగేందుకు సిద్ధమై ఆఖరి క్షణాన విఫలమైంది. ఈ ప్రక్రియ 48 రోజుల్లో పూర్తయింది. చంద్రయాన్ 1 ప్రయోగం 2008 ఆగస్టు 28 మొదలై అదే ఏడాది నవంబరు 12న చంద్రుడి కక్ష్యను చేరింది. ఇందుకు 77 రోజులు పట్టింది. 1969లో అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా చంద్రుడికి వ్యోమగాములను నాలుగు రోజుల్లో పంపగలిగింది. నేడు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉన్నా..అది కూడా మానవ రహిత ప్రయోగానికి ఇస్రోకు ఎందుకు 40 రోజుల సమయం పడుతోంది? అంటే అంతరిక్ష పరిశోధనాల్లో మనం సాధించాల్సింది ఇంకా ఎంతో ఉందన్న వాస్తవాన్ని గ్రహించక తప్పదు. ఇస్రో ప్రతి ప్రయోగానికి ముందు తిరుమలలో పూజలు చేయించేటువంటి అశాస్త్రీయ పద్ధతులు కొనసాగించడం శోచనీయం. చంద్రుడిపై ఆవాసానికి అనువైన పరిస్థితులు ఉన్నాయా? లేదా? అనేది అధ్యయనం చేసేందుకు చేపట్టిన చంద్రయాన్ 3 ఇస్రో చేపట్టిన అంతరిక్ష ప్రయోగాల్లో మహోన్నతమైనదే అనడంలో ఎటువంటి సందేహం లేదు. అయితే చంద్రుడిపై రోవర్ ల్యాండ్ అయ్యే ప్రక్రియ ఇస్రోకు ఒక గడ్డు సవాల్‌గా నిలిచింది. ఇప్పటి వరకు కేవలం మూడే మూడు దేశాలు అమెరికా, చైనా, రష్యా జాబిల్లిపైకి తమ ఆనవాళ్లు పంప గలిగాయి. చంద్రయాన్ 3 తర్వాత వెనువెంటనే చేపట్టాల్సిన అనేక బృహత్ ప్రాజెక్టులకు ఇస్రో సంసిద్ధమవు తుండటం స్ఫూర్తిదాయకం. అంతరిక్ష యానంలోకి తొలి భారతీయ మానవ సహిత మిషన్ కోసం గగన్‌యాన్, ఆ తర్వాత సూర్యుడిపై అధ్యయనం కోసం, తదుపరి శుక్ర గ్రహంపై పరిశోధనలు ఇలా ఒకదాని వెంబడి ఒకటి వరుసగా ఉన్నాయి. వీటన్నిటికి చంద్రయాన్ 3 విజయం కొత్త ఉత్తేజాన్ని నింపుతుందనడంలో సందేహం లేదు. అంతరిక్ష పరిశోధనలకు బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించి చేయూతనందిస్తే శాస్త్రవేత్తలు ఎన్నో అద్భుత విజయాలు సాధిస్తారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత శాస్త్ర పరిశోధనల రంగంపై తీవ్ర నిర్లక్ష్యం కొనసాగుతోంది. నిధుల కేటాయింపుల్లో కోతలు విధించడమే గాకుండా అత్యంత ప్రతిష్టాత్మకమైన పరిశోధన రంగాన్ని నిర్వీర్యం చేస్తోంది. దశాబ్దాల పరిశోధనలు ఫలించి విదేశీ ఉపగ్రహాలను కూడా నింగిలోకి ప్రవేశపెట్టే స్థాయికి ఎదిగిన దశలో భారత అంతరిక్ష పరిశోధన రంగాన్ని ముక్కలుగా విడగొట్టి ప్రయివేటు కంపెనీలకు కట్టబెట్టే కుట్రను మోడీ సర్కార్ వేగంగా కొనసాగిస్తోంది. ప్రయివేటు సంస్థలు చేపట్టే ఉపగ్రహ ప్రయోగాలకు వస్తు, సేవల పన్ను (జిఎస్‌టి) నుంచి మినహాయింపును ఇస్తూ ఇటీవల జరిగిన 50 కౌన్సిల్ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇప్పటికైనా ప్రయివేటు జపం చేయడం మాని ప్రభుత్వ పరిశోధన సంస్థలను ప్రోత్సహించడంపై పాలకులు దృష్టి సారించాలి. చంద్రయాన్ 3 లాంటి అద్భుత ప్రయోగాలకు సంకల్పించిన శాస్త్రవేత్తలకు అదే గొప్ప అభినందన. ఇటువంటి ప్రతిబంధకాలన్నిటినీ అధిగమించి గొప్ప ధృడసంకల్పంతో పరిశోధనల కదనరంగంలోకి దూకిన ఇస్రో దిగ్విజయాన సాగిపోవాలని ఆకాంక్షిద్దాం.

# గోడలపై పోస్టర్లు కనిపిస్తే ఉపేక్షించేది లేదు

### జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** నగరంలో ప్రభుత్వ ప్రైవేటు గోడలపై ఎటువంటి పోస్టర్లు కనిపించిన ఉపేక్షించేది లేదని జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శిలను హెచ్చరించారు. శనివారం ఆయన విఎంఆర్డిఏ చిల్డ్రన్ హెరీనా థియేటర్లో వార్డు సచివాలయ కార్యదర్శులతో ఇకో-వైజాగ్ లో భాగంగా పెయింట్ మై స్ట్రీట్ ప్రోగ్రాంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కార్యదర్శులు ప్రతి ఒక్కరూ విధులు పట్ల నిబద్ధతతో పనిచేయాలని ఇకో-వైజాగ్ లో భాగంగా పెయింట్ మై స్వీట్ యాప్ ను డౌన్లోడ్ చేసుకొని మీ పరిధిలో ఉన్న రోడ్ల ప్రక్క గోడలను గుర్తించి వాటికి ఆకర్షణీయంగా ఎన్జీవోస్ ఆర్డబ్ల్యూఎస్ సహకారంతో స్కూల్ విద్యార్థులచే పెయింట్ వేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. నగర సుందరీకరణలో భాగంగా గోడలపై పోస్టర్లు కనిపిస్తే ఆ వార్డు సచివాలయ కార్యదర్శి పై చర్యలు తీసుకుంటామని తెలిపారు. సచివాలయ పరిధిలో నెలలో ఒకటి లేదా రెండు ఇల్లులు నిర్మాణాలు జరుగుతాయని వాటిని ప్లాన్ ప్రకారం నిర్మాణం జరుగుతుందా లేదా, మూడు ఫ్లోర్లకి ప్లాన్ తీసుకొని నాలుగు ఫ్లోర్లు వేసిన సందర్భాలు ఉన్నాయని ఇటువంటివి గుర్తించి నిర్మాణ దశలోనే అడ్డుకోవాలన్నారు. దీని పూర్తి బాధ్యత కార్యదర్శిదేనిని తెలిపారు. చాలామంది కార్యదర్శులు పెనాల్టీ వేసిన సొమ్ము వారి వద్ద ఉంచుకున్నట్లు ఫిర్యాదులు వస్తున్న దృశ్య ఇకపై ఇకో-వైజాగ్ యాప్ ద్వారా పెనాల్టీదారిడికి కట్టిన సొమ్ము యొక్క మెసేజ్ వెళుతుందని తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షన్ 2023కు కార్యదర్శులు అందరూ సహకరించి అనుకూలమైన ఫీడ్బ్యాక్ ఇవ్వడంతో పాటు మీ పరిధిలో ఉన్న వారిచే మంచి ఫీడ్ బ్యాక్ ఇప్పించి స్వచ్ఛ సర్వేక్షన్ లో మొదటి ర్యాంకు కృషి చేయాలన్నారు. అనంతరం పట్టణ ప్రణాళిక అధికారి సునీత మాట్లాడుతూ ప్లానింగ్ కార్యదర్శులు అందరూ వారి విధులు పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ప్రతిరోజు డైరీ నిర్వహణ ముఖ్యమని తెలిపారు. ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి కార్యదర్శులు అందరూ విధుల్లో ఉండి వారి పరిధిలోని ఆక్రమణలు, భవన నిర్మాణ వ్యర్థాలు లేకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో డిసిపిలు నరేందర్ రెడ్డి, పద్మజ, ఏసీపీలు, టిపివోలు, టీపీఎస్ లు వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# నీరజ్‌కు స్వర్ణం- డైమండ్ లీగ్



లాసన్నె: డైమండ్ లీగ్ అథ్లెటిక్స్ జావెలిన్ త్రో విభాగంలో భారత స్టార్ త్రోయర్ నీరజ్ చోప్రా మరోసారి సత్తాచాటాడు. శుక్రవారం అర్ధరాత్రి జరిగిన జావెలిన్ త్రో విభాగంలో నీరజ్ ఐదో రౌండ్ త్రో ప్రయత్నంలో 87.66మీటర్లు విసిరి ప్రథమస్థానంలో నిలిచాడు. 25ఏళ్ల నీరజ్.. గాయం కారణంగా ఒక నెల విరామం తర్వాత మళ్లీ అంతర్జాతీయ పోటీల్లో పాల్గంటున్నాడు. తొలి ప్రయత్నంలో ఫౌల్ అయిన నీరజ్.. రెండో ప్రయత్నంలో 83.52మీ. ఆ తర్వాత ప్రయత్నంలో 85.04మీ. త్రో చేశాడు. నాల్గో ప్రయత్నంలో మళ్లీ ఫౌల్ అయిన నీరజ్.. ఐదో ప్రయత్నంలో త్రోయర్‌ను 87.66మీ. విసిరాడు. ఆరో, చివరి ప్రయత్నంలో 84.15మీ. మాత్రమే విసరగలిగాడు. దీంతో అత్యుత్తమ త్రో అయిన 87.66మీ. తో అగ్రస్థానంలో నిలిచి బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నాడు. ఇక జర్మనీకి చెందిన జూలియన్ వెబెర్(87.03మీ.), చెక్ రిపబ్లిక్‌కు చెందిన జాకోబ్ వెడ్లెజ్(86.13మీ.) రెండు, మూడు స్థానాల్లో నిలిచి రజిత, కాంస్య పతకాలను గెలిచాడు. దోహా వేదికగా జరిగిన డైమండ్ లీగ్‌లో నీరజ్ 88.67మీ. విసిరి తొలిసారి ఛాంపియన్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. ఇక నీరజ్ పర్సనల్ బెస్ట్ 89.94మీటర్లు. ఇక భారత్‌కే చెందిన 24ఏళ్ల మురళీ శ్రీశంకర్ నీరజ్ కంటే 7.88మీ. వెనుకబడి 5వ స్థానానికే పరిమితమయ్యాడు.

# కవి సమయం

## శ్రీకృష్ణ దేవుడు

అదిగదిగో దేవుడు
శ్రీ కృష్ణ దేవుడు
సర్వ మంతా వున్నాడు.
పరమాత్ముని తలచుటయే పుణ్యమైన దినమని
ప్రతి దినము పరమావది మీరని
గోవర్ధన గిరినెత్తి-భయమన్నది పోగొట్టి
వెతలు మోత మోసిరి- ప్రజలు చెంత నిలిచిరి
క్షణమంత పిలుపుతో - సాయమెంతో వుందని
శ్రమజీవన సాధనలో - సర్వజీవ రాసివి;
కొరత లేని జీవనం - ప్రతి ప్రాణికి ప్రాప్తివి.
పాడగా పాటయందు
ఆడగా ఆటయందు
పనిపాటులు యందును
చిత్తం, శరణం అనుకొని
లేనిదంటు తీరెను
ఉన్నదెంతో యిచ్చెను
విశ్వమంత దివ్యము - దివ్యమైన తేజము.

కవిత రచన :
మజ్జి శ్యామసుందరరావు

# పంచాంగం


మాసం : ఆషాడ; తిథి : చతుర్ధశి రా.9.13; ఆరుద్ర రా.2.34; వ.ఉ..9.52ల 11.34.

**ఆదివారం 16-07-2023**

a **మేషం :** ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. మీ ఆలోచనలు, పథకాలు కార్యరూపం దాల్చుతాయి. భాగస్వామిక చర్చలు, సంప్రదింపులకు అనుకూలం. స్త్రీలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. శాస్త్ర రంగాల వారికి పరిశోధనలు, ప్రయోగాలకు మంచి గుర్తింపు లభిస్తుంది. మీ వాహనం, విలువైన వస్తువులు జాగ్రత్త. గృహ నిర్మాణాలు, మరమ్మతులకు అనుకూలం. b **వృషభం :** విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు.ఉద్యోగస్తులు సమర్థంగా పనిచేసి పై అధికారులను మెప్పిస్తారు. ఒక కార్యం నిమిత్తం ఆకస్మికంగా ప్రయాణం చేస్తారు. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. C **మిథునం** :ఎల్ఐసి, పోస్టల్ ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు టార్గెట్‌లను అధిగమిస్తారు. ఉపాధ్యాయులకు, రిప్రజెంటేటివ్‌లకు సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు ఆరోగ్యంలో అధికమైన జాగ్రత్త అవసరం. d **కర్కాటకం :** స్థిరాస్తుల అమ్మకానికై చేయు యత్నాలు వాయిదాపడతాయి. ఉద్యోగస్తులకు అధికారులతో అప్రమత్తత అవసరం. విద్యార్థులకు మిత్రబృందాలు, వ్యాపకాలు అధికం కాగలవు. దీర్ఘ కాలికంగా వేధిస్తున్న సమస్యలు పరిష్కాం౯మవుతాయి. అంతగా పరిచయం లేని వ్యక్తులకు దూరంగా ఉండటం మంచిది. e **సింహం :** విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కాన వస్తుంది. f **కన్య :** ధనసహాయం చేసే విషయంలో అప్రమత్తత అవసరం. దైవ దర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఉద్యోగస్తులు ఓర్పు, నేర్పుతో విజ యాన్ని సాధించగలరు. మధ్యవర్తిత్వం వహించటం వల్ల మాటపడక తప్పదు. మార్కెటింగ్ రంగాల్లో ఒత్తిడి పెరుగుతుంది. పాత వస్తువుల వల్ల ఇబ్బం దులు తలెత్తుతాయి. g **తుల :** నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిల దొక్కు కుంటారు. జీవితభాగస్వామి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సామాన్యం. ప్రముఖుల కలయిక వల్ల ఆశించిన ఫలితం ఉంటుంది. నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు, బిల్డర్లకు స్వీయ పర్యవేక్షణ ముఖ్యం. h **వృశ్చికం :** దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారి తీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. కొంతమంది మీ నుంచి ధనం లేక ఇతర్రతా సహాయం అర్థిస్తారు. ముఖ్యుల రాకపోకలు అధికం అవుతాయి. i **ధనుస్సు :** వృత్తి వ్యాపారులకు అన్నివిధాలా అనుకూలం. కీలకమైన సమస్యలు పరిష్కారం కావటంతో మీలో కొత్త ఉత్సాహం కనిపిస్తుంది. కుటుంబీకుల కోరికలు తీరుస్తారు. చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. భాగస్వామిక చర్చల్లో మీ అభిప్రాయాలకు ఆమోదం లభిస్తుంది. ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలు స్వీకరిస్తారు. j **మకరం :** ఒక కార్యం నిమిత్తం ప్రయా ణం చేస్తారు. పత్రికా సంస్థలలోని వారికి ఊహించని సమస్యలెదురవుతాయి. దంపతుల మధ్య చిన్న చిన్న కలహాలు, చికాకులు తప్పవు. కోర్టు వ్యవహారాల్లో కొంత పురోగతి కనిపిస్తుంది. డాక్టర్లు అరుదైన చికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు. సభలు, సమావేశాల్లో చురుకుగా పాల్గొంటారు. k **కుంభం :** దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. L **మీనం :** విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అను కూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. అయినవారితో ఉల్లాసంగా గడుపుతారు. నిరుద్యోగులకు ఉపాధి పథకాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఆలయాలను సందర్శిస్తారు.

# భక్తి వాఙ్మయంలో భజగోవిందం

## సంకీర్తన



క్షణక్షణం మానవ జాతి యావత్తు అశాంతితో కొట్టుమిట్టాడుతోంది. స్వార్థము, మోహము, తృష్ణ, డంభములతో నడిచే మానవ జాతికి సత్సాంగత్యము, భగవద్భక్తి మొదలైన ఆర్షధర్మములే ప్రశాంతిని చేకూర్చగలవు. శంకర భగవత్పాదులు అందించిన భజగోవింద స్తుతి భక్తివాఙ్మయములో అద్వితీయ మైనది. ధార్మిక ప్రబోధము, విష్ణుభక్తి ప్రేరకముఅగు ఈ స్తుతికిగల భక్తిప్రచారము అనన్యసామాన్యము. దీనికి మోహముద్గరమని నామాంతరము కలదు. ఈ స్తుతి పండితులనుండి పామరుల వరకూ జీవన సత్యాన్ని బోధిస్తుంది. దీనిని పఠించుటవలన, అందలి సారాన్ని కొంతలోకొంతైనా ఆచరించిన జన్మ ధన్యత నొందగలదు. ఈ స్తుతి ఛందములోను, పద్య శిల్పము లోను, భావగౌరవములోను పదముల పొందికలోను అత్యంత రమణీయమైనది. శంకర భగవత్పాదులు అపర శంకరావతారం కారణజన్ములు. 32 సంవత్సరములే జీవించినా శంకరులు ఆనాటి సాంఘీక, సామాజిక, ఆధ్యాత్మిక స్థితిగతులను సమూలాగ్రంగా సమీక్షించి, భారత జాతిని ఒక్క త్రాటిపై తెచ్చిన ఘనత వీరికే చెందుతుంది. హిందూ మతస్థులందరికీ, అన్ని శాఖలవారికి అనువుగా స్తోత్రరాజాలను రచించిన ఘనత ప్రప్రథమంగా శంకరులకే చెందుతుంది. మూడు పర్యాయములు భారతదేశ సంపూర్ణ యాత్రచేసి అద్వైత తత్వాన్ని ప్రతిపాదించిన మహనీయులు శంకర భగవత్పాదులు. నాలుగు చెరగులా నాలుగు శంకరాచార్య పీఠాలను స్థాపించి ఆధ్యాత్మిక ప్రతిపత్తి కల్పించిన పరివ్రాజకుడు శ్రీ శంకర భగవత్పాదులు. ఒక విధంగా భారతీయ జీవన విధానాన్ని దిశానిర్దేశనం చేసిన మహోన్నత వ్యక్తి శ్రీ శంకర భగవత్పాదులు. అసలు భజగోవింద స్తుతి రచించటానికి ఒక వృద్ధుడు కారణభూతుడు. వ్యాకరణ పాఠాన్ని వల్లెవేయటంవలన ప్రయోజనం లేదని గోవిందుని భజించుటయే ముఖ్యమని, అదే మానవ జన్మకు తరుణోపాయమన్నిభజగోవింద స్తుతిని అందించారు శంకర భగవత్పాదులు. మొదటి శ్లోకంలో భజగోవింద మూడుసార్లు అనటంలో పునరుక్తి దోషములేదనుట భాషాకోవిదుల అభిప్రాయం. విషయము అర్థమైన రీతిలో నివేదిం చటంలో ఔచిత్యమున్నది. మొదటిసారి దీక్షాగురువులు గోవింద పాదులవారిని స్మరించటం, రెండవసారి శ్రీమన్నారాయణు ని మూడవసారి తత్వభూతమైన స్వరూపాన్ని స్మరించారని వ్యాఖ్యానకారుల అభిప్రాయం. ఇక శ్లోకాల విషయానికి వస్తే అత్యాశలేని జీవితం. ఉన్నదానిలో సంతృప్తి చెందటం (మూఢ జహిహిధనాగమతృష్ణా), మోహాన్ని వదలి మానవీయంగా బ్రతుకుట నేర్చుకోవాలి (నారిస్త్యన భరనాభిదేశం), స్వజనులు వ్యవహరించేరీతి. మరణ సమయంలో భార్యాపిల్లలు భీతి చెందుట (యావత్పదనో నిరసతిదేహీ) వివరిస్తారు. అలాగే యదార్థతత్వాన్ని చింతన చేయాలి (కాతేకాన్తాకస్తే పుత్రః), నిస్సంగత్వం, నిర్మోహత్వం, నిశ్చలతత్వం, జీవనముక్తి హేతువు (సత్సంగత్వే నిస్సంగత్వం)గా స్వీకరిస్తూ ధనవన గర్వాన్ని వీడి శాశ్వతతత్వాన్ని పొందే ప్రయత్నం చేయాలి. (మాకురువన గర్వ) సజ్జన సాంగత్యంతోనే జన్మతరిస్తుంది (కాతేకాన్తానగత చింతా), బహుకృత వేషాలతో జీవిత వలయంలో చిక్కుకొని సత్యదర్శనాన్ని పొందటంలేదు. (జటిలో ముండిలుంచితకేశః) అంతేగాదు జ్ఞానవిహీనునికి గంగాసాగర గమనం ముక్తినందించదని (కురుతే గంగాసాగర గమనం) సర్వసంగ పరిత్యాగికి సుఖానుభూతి సులభతరమని (యోగరతోవా భోగరతోవా), నేనెవరినని ప్రశ్నించుకుంటే సంసార స్వప్నతుల్యమని (కస్త్వంకో అహంకుత ఆయాతః) బోధపడుతుంది. సమచిత్తుడవైతేనే పరమాత్మను పొందగలవు. (త్వయిమయిచ అన్యత్త్రైకోవిష్ణుః), సమత్వభావన అలవరచుకుంటే (శత్రేమిత్రౌపుత్రౌ బంన్ధౌ), సో అహం తత్వాన్ని గ్రహించగలవు. (కామక్రోధంలోభం మోహం). అలాగే ధనార్జనవల్ల శుఖము కలుగదు (అర్థమనర్థం భారయ నిత్యం). చివరగా ప్రాణాయామం, జపతపాదుల వలన సత్యతత్వం బోధ పడుతుంది.

(ప్రాణాయామం ప్రత్యాహారం). గురువు నాశ్రయించిన వానికి పరమాత్మ దర్శనం సులభతరవౌతుంది. ఎటొచ్చి వాటిని ఆచరణాత్మకం చేసినపుడే వ్యక్తి సంస్కారవంతుడు కాగలడు. ఇటువంటి జీవన సత్యగుళికలని మనిషి పుట్టుకనుండి మరణం వరకు అన్ని ఇతివృత్తాలని తత్వవిచారంగా 32 ఏళ్ళ వయస్సులో రచించటం శంకర భగవద్పాదులు, అవతార పురుషులని ఘంటాపథంగా చెప్పవచ్చు.

ఈ శ్లోకాలను పఠించాలి, అందలి మూలార్థాన్ని స్వీకరించి మానవ జన్మను సార్థకత చేసుకోవాలి. శంకరాచార్య రచించిన కనకధారా స్తవము, సౌందర్య లహరి ఇత్యాది రచనలు దైనందినంగా దీక్షాతత్పరులుగా పఠిస్తే సర్వకార్యసిద్ధి లభించుటయే గాక, మానసిక ప్రశాంతత సిద్ధించగలదు.

# 62వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



ములగాడ (విజయభాను న్యూస్) : విశాఖ పశ్చిమ నియోజకవర్గం 62వ వార్డు ప్రకాష్ నగర్లో 20 లక్షల రూపాయలతో చేపట్టే సిసి రోడ్లు డ్రైనేజీల నిర్మాణానికి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఒకపక్క సంక్షేమ పథకాలు మరోపక్క అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కార్పొరేటర్ భల్లా లక్ష్మణరావు, నాయకులు, కార్యకర్తలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రిపుల్ ఐటీకి కేజిబివి విద్యార్థిని ఎంపిక



భీమునిపట్నం, విజయ భాను న్యూస్ : శ్రీకాకుళంలో ఉన్న ట్రిపుల్ ఐటీకి భీమిలి కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయం నుండి కె. జాహ్నవి అనే అమ్మాయి ఎంపికయిందని పాఠశాల ప్రిన్సిపాల్ గంగా కుమారి తెలియ జేశారు. 2022-23 విద్యా సంవ త్సరంలో పదవతరగతిలో అత్యున్నత ప్రతిభ కనబర్చిన జాహ్నవి ట్రిపుల్ ఐటీకి ఎంపిక కావడం ఎంతో ఆనందంగా ఉందని ప్రిన్సి పాల్ తెలియ జేశారు. ప్రియతమ జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లి ఖార్జున సార్, జిల్లా విద్యాశాఖాదికారిని ఎల్. చంద్ర కళ మేడమ్ అడిషనల్ ప్రోజెక్ట్ కో ఆర్డినేటర్ శ్రీనివాసరావు తదితరులు విద్యార్థిని జాహ్నవిని అభినం దించారు.

ప్రభుత్వ పాఠ శాలలో కూడా విద్యార్థులకు మంచి ఉన్నతమైన చదువులు చదువుటకు అవకాశం ఉందని, ప్రభుత్వం ఎంతో ప్రోత్సాహం అంది స్తుందని అన్నారు. ప్రతీ తల్లిదండ్రులు కూడా మీయొక్క పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ఉన్నత భవిష్యత్ కు శ్రీకారం చుట్టాలని ప్రిన్సిపాల్ గంగా కుమారి తెలియజేశారు.

# రోడ్డు ప్రమాదాలు నివారణ పై అవగాహన



ములగాడ (విజయభాను న్యూస్) : హార్బర్ ట్రాఫిక్ సర్కిల్ మల్కాపురం ట్రాఫిక్ పోలీసులు పోర్ట్ ఏరియా లారీ యూనియన్ కార్యా లయంలో ఒక మెగా ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఏసీపీ జోన్ -2 రాజీవ్ కుమార్, హార్బర్ ట్రాఫిక్ సి ఐ తులసీదాస్ మల్కాపురం ట్రాఫిక్ ఎస్సై సుదర్శనరావు సిబ్బంది పాల్గొని ఏసీపీ జోన్ శ్రీశ్రీ పోర్ట్ రోడ్లలో రోడ్డు భద్రత, జాగ్రత్తల గురించి ట్రాఫిక్ సమావేశంలో ప్రసంగించారు. ప్రమాదాలు, నివారణ చర్యల గురించి కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో సుమారు 150 మంది లారీ ఓనర్లు, యూనియన్ సభ్యులు, డ్రైవర్లు హాజరయ్యారు.

## తారకరామా నగర్ నివాసులకు

# త్వరలో ఇళ్ల పట్టాలు అందజేస్తాం

## - కలెక్టర్ కృతిక శుక్ల



కాకినాడ రూరల్ (విజయభాను న్యూస్) : కాకినాడ రూరల్ మండలం, కొవ్వూరు గ్రామపంచాయితీ, తారకరామ నగర్ నందు 40 సంవత్సరాలు నుండి నివసిస్తున్న వాళ్లందరికీ శాశ్వత ఇళ్ళ పట్టాలు ఇవ్వడానికి కాకినాడ జిల్లా కలెక్టర్ కృతికశుక్ల ఆమోదం తెలిపారు.

శనివారం నాడు స్దానిక రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబుతో తారక రామా నగర్ లో పర్యటించారు. ఈ సందర్భంగా ఇళ్ళ పట్టాలు హామీ ఇచ్చిన కలెక్టర్ కు కన్నబాబు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కొవ్వూరు గ్రామ సర్పంచ్ పిల్లి చక్రరావు, ఉప సర్పంచ్ పబినీడి రమేష్, ఎంపీటీసీ సభ్యులు కొండేటి లీలావతి బుచ్చిరాజు, ఊబా నాగమణి శ్రీను, డిఎల్డిఓ పి.నారాయణమూర్తి, ఎమ్మా ర్వోలు మొరార్జీ, సీతాపతి, జేఈ శ్రీనివాస్. కార్యదర్శి జే. నరసింహారావు, వార్డు సభ్యులు పంతాడి ధర్మారావు, గుర్రొత్తి రాజేష్, మాతా రమణ, గ్రామ వైసీపీ పార్టీ ప్రెసిడెంట్ దామలంక పల్లంరాజు సచివాలయ 2 సిబ్బంది మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డిగ్రీ ప్రవేశాలు ఈనెల 17 వరకు పొడిగింపు

భీమునిపట్నం, విజయభాను న్యూస్ :డిగ్రీ ప్రవేశాల రిజిస్ట్రేషన్ ఈనెల 17 వరకు పొడిగించినట్టు మరియు వెబ్ ఆప్షన్స్ 20వ తేదీ నుండి ఇవ్వవచ్చని స్థానిక ఎస్ వి ఎల్ ఎన్ ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ మంజుల గారు తెలియ జేశారు. రిజిస్ట్రేషన్ కొరకు కళాశాలలో సంప్రదిం చవచ్చని ఆమె సూచించారు.

# నేడు హెూమియో మెడికల్ క్యాంపు

భీమునిపట్నం : విజయభాను న్యూస్ : స్థానిక చిన్నబజార్ ఉన్న కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేడు 63 వ ఉచిత హెూమియో మెడికల్ క్యాంపు నిర్వహించనున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్ తెలిపారు. ఆదివారం ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు నిర్వహించే ఈ మెడికల్ క్యాంపు లో అన్ని వయస్సుల వారికి ,అన్ని వ్యాధులకు పరీక్షలు నిర్వహించి అనుభవజ్ఞులైన వైద్యులు చే ఉచితంగా హెూమియో మందులు ఇవ్వనున్నట్లు చెప్పారు.ఈ అవకాశం ను అందరూ వినియోగించుకోవాలనీ ఆయన కోరారు.

# శ్యాంపురంలో జగనన్న సురక్ష



ధ్రువీకరణ పత్రాలు అందిస్తున్న రాజగోపాలనాయుడు.

రాజాం (విజయభాను న్యూస్) : రాజాం మండలంలో శ్యాంపురంగ్రామంలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. రాజాం ఎంపీపీ ప్రతినిధి లావేటి రాజ గోపాలనాయుడు ఈకార్యక్రమంలో బాగంగా లబ్దిదారులకు సురక్ష ధ్రువీకరణ పత్రాలు అందించారు. ఈకార్యక్రమంలో జెడ్పీటీసీ బండి నర్సింహులు, వైస్ ఎంపీపీ యాలాల వెంకటేష్, ఎంపీడీఓ శంకరరావు, తహశీల్దార్ ఎస్.కే రాజు, పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ, గ్రామ సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్ లు స్థానికులు పాల్గొన్నారు.

# శ్రీ కృష్ణ ఆలయ నిర్మాణానికి రూ.20,000/- విరాళం

## చెక్కును సభ్యులకు అందజేసిన నాయుడుపాలెం సర్పంచ్ కూండ్రపు



పరవాడ (విజయభాను న్యూస్) : అనకాపల్లి జిల్లా పరవాడ మండలం నాయుడుపాలెం గ్రామపంచాయతీ పరిధిలో గొల్లపేట గ్రామంలో నిర్మాణం జరుగుతున్న శ్రీ కృష్ణ ఆలయ నిర్మాణానికి విరాళం అందజేసిన నాయుడుపాలెం గ్రామపంచాయతీ సర్పంచ్ కూండ్రపు వరలక్ష్మి సీతారామయ్య దంపతులు 20,000/ ఇరవై వేల రూపాయలు తమవంతు సాయంగా విరాళంగా అందజేశారు.. ఈ సందర్భంగా శుక్రవారం ఆలయ కమిటీ సభ్యులకు విరాళ మొత్తాన్ని అందజేశారు.. ఈ కార్యక్రమంలో 11వ వార్డు మెంబరు సారిపల్లి సోము నాయుడు, సారిపల్లి అశోక్,ఉప్పుల నర్సింగరావు, గొలగాని నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైసీపీ మండల అధ్యక్షుడు

## గాడు శ్రీను పుట్టినరోజు వేడుకలు



భీమునిపట్నం, విజయభాను న్యూస్ : భీమిలి మండల వై సి పి అధ్యక్షులు గాడు శ్రీను పుట్టిన రోజు వేడుకలు ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భీమిలి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు వాసురాజు, పద్మనాభం మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కంటుబోతు రాంబాబు ఆయన నివాసంనకు వెళ్లి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో భీమిలి మండలం సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# సరాబు కంసాలి పదాలను నిషేధించాలి

## కలెక్టర్ ని కోరిన న్యాయవాది





పార్వతీపురం విజయభాను న్యూస్ : పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కి సరాబు, కంసాలి పదాలను నిషేధించాలని న్యాయవాది తుమరాడ గంగాధర్ కలెక్టర్ నిశాంత్ కుమార్ కి వినతి పత్రం సమర్పించారు. గంగా ధర్ మాట్లాడుతూ విశ్వ బాహ్మణ ఆత్మ గౌరవాన్ని కించపరిచేలా సరాబు కంసాలి అని పదాలు ప్రయో గించడం వలన విశ్వ బ్రాహ్మణులు ఆత్మ గౌరవము దెబ్బతింటుందని ఆ పదాల్ని రాష్ట్ర ప్రభుత్వం నిషేధించాలని కలెక్టర్ కి వినతిపత్రం సమర్పించామని గంగాధర తెలిపారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో అన్యాకువస్తులు తమ జాతి అహంకారంతో మా విశ్వబ్రాహ్మణులపై కుల దూషణ చేస్తున్నారని అట్టి వ్యక్తులపై అట్రాసిటీ కేసులు పెట్టే కార్యచరణ చేయాలని కోరుతూ మన్యం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ కు వినతి పత్రాన్ని ఇవ్వటం జరిగిందని న్యాయ వాది గంగాధర్ తెలిపారు.

# బీజేపీ ఆధ్వర్యంలో కరపత్రాల పంపిణీ



గాజువాక (విజయభాను న్యూస్) : బీజేపి సంపర్క్ సే సమర్దన్ కార్యక్రమంలో బాగంగా జనసేన 64వ వార్డు కార్పొరేటర్ దల్లి గోవింద్ , సినీ డైరెక్టర్ డాన్స్ మాస్టర్ వెంకట్ ల ఇంటికి వెల్లి కలసి సత్కరించి ప్రదాని మోదీ తొమ్మిదేళ్ల సుపరిపాలన కరపత్రాలను గాజువాక నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు అద్వెర్యంలో పంపిణీ చేసారు. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో గంగవరం మండల బీజేపీ అధ్యక్షులు పేర్ల అప్పారావు , 65వ వార్డు అధ్యక్షులు రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే రాష్ట్రానికి భవిష్యత్తు : మాజీ మంత్రి కోండ్రు



రాజాం, విజయభాను న్యూస్ : రాజాం మండలం శ్యాంపురం తెలుగుదేశం పార్టీ క్యాంపు కార్యాలయంలో శనివారం నాడు మాజీ మంత్రి తెదేపా రాజాం నియోజకవర్గం ఇన్చార్జి కోండ్రు మురళీమోహన్ ఆధ్వర్యంలో రాజాం టౌన్ మరియు రాజాం రూరల్ క్లస్టర్ ఇంచార్జిలకు.యూనిట్ ఇన్చార్జిలకు. బూత్ ఇన్చార్జిలకు ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు.క్లస్టర్ ఇంచార్జిలు.యూనిట్ ఇంఛార్జిలు. బూత్ ఇంఛార్జిలు.వివిధ అనుబంధ కమిటీసభ్యులు.సర్పంచ్ లు ఎంపీటీసిలు.మాజీ సర్పంచులు.మాజీ ఎంపీటీసీలు శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతీ ఒక్కరూ మన టీడీపి యాప్ ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఎన్నికలు సమీపిస్తుండటంతో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు తెదేపా నేతలు క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చెయ్యాలని కోండ్రు సూచించారు.జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు రూపకల్పన చేసిన భవిష్యత్తు గ్యారంటీ మినీ మానిఫెస్టో ను ప్రజలకు అర్థమయ్యే విధంగా బలంగా తీసుకుని వెళ్ళాలని నాయకులకు దిశా నిర్దేశం చేశారు.అనంతరం సీఎం జగన్ మోహన్ రెడ్డి పై ఘాటుగా విమర్శలు ఘుప్పించారు. సీఎం జగన్ రాక్షస పాలనను గద్దెదించే వరకు తెదేపా నాయకులు అహర్నిశలు శ్రమించాలన్నారు.వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో గ్రామాభివృద్ధికి కేటాయించిన నిధులను దారిని మల్లించడంతో పాటు గ్రామాలు అభివృద్ధికి నోచుకోక కుంటి పడ్డాయన్నారు.సీఎం తన అనాలోచిత నిర్ణయాలతో నియంత పాలనను కొనసాగిస్తున్నారని మండిపడ్డారు.వైసీపీ ప్రభుత్వం పాలనలో రాష్ట్రం లో ఏ ఒక్క వర్గం రంగం అభివృద్ధి చెందకపోవడం మరియు మౌలిక సదుపాయాలు లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తయారుచేశారని కోండ్రు వ్యాఖ్యానించారు.వైసీపీ ప్రభుత్వం అన్నిరంగాల్లో వైఫల్యం అయిందని విమర్శలు ఘుప్పించారు. ఆంధ్రప్రదేశ్ ను సంక్షోభ పరిస్థితిలో కి నెట్టి పది లక్షల కోట్లకు పైగా అప్పుల ఊబిలోకి నెట్టరన్నారు,ఏపి కి 30 వేలకు పైగా భారీ పరిశ్రమలు అని చెప్పి ఉన్నపరిశ్రమలను నిలబెట్టుకోలేక పోతున్నారని రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులు మొత్తం పక్క రాష్ట్రాలకు పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.అడ్డగోలుగా నిత్యావసర ధరలు.ఇసుకమాఫియా రాష్ట్రంలో తీవ్రమైన తాగునీటి సమస్య.రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు నష్టపోతున్నారని.నిలకడ లేని పాలనను చేస్తున్నారని కోండ్రు మురళీమోహన్ సీఎం పై మండిపడ్డారు.సీఎం జగన్ మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన నాటినుంచి రాష్ట్రంలో ఎక్కడ చూసినా భూ ఆక్రమణలు దాడులతో విధ్వంసకర పాలనను కొనసాగిస్తున్నారని మండి పడ్డారు.తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ముఖయమంత్రి అయితేనే మళ్లీ రాష్ట్రం అభివృద్ధి సంక్షేమం మొదలవుతుందని కోండ్రు ఆశాభావం వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో రాజాం టౌన్ మరియు రాజాం రూరల్.క్లస్టర్ ఇంచార్జిలు.యూనిట్ ఇంచార్జిలు. బూత్ ఇంఛార్జిలు.వివిధ అనుబంధ కమిటీసభ్యులు.సర్పంచ్ లు ఎంపీటీసిలు.మాజీ సర్పంచులు.మాజీ ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# వాలంటీర్ల సేవలు అభినందనీయం

- ఏజెన్సీలో సమస్యలు పరిష్కరించట్లేదంటూ ప్రజాప్రతినిధుల ఆవేదన
- సాగునీరు అందించాలని ప్రజాప్రతినిధుల వినతి
- డెంగ్యూ నివారణ మాసోత్సవ గోడపత్రిక ఆవిష్కరణ





కాకినాడ, విజయభాను న్యూస్ : మూడేళ్ల కాలం నుంచి రాష్ట్రంలో వివిధ రూపాల్లో ప్రజలకు వాలంటీర్లు చేస్తున్న సేవలు అభినందనలని కేవలం గౌరవ వేతనం మాత్రమే తీసుకొని సేవలందించడం పట్ల తూర్పుగోదావరి జిల్లా పరిషత్ వారికి అభినందన తీర్మానం చేసింది. అంతేగాక వారి సేవలు విలువ కట్టలేదని వారిని నియమించిన సీఎం జగన్కు ప్రత్యేక తీర్మానం ద్వారా అభినందనలు తెలిపారు. అలాగే ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న సమస్యలు పరిష్కరించడం లేదని ఆయా ప్రాంతాలకు చెందిన జడ్పిటిసి సభ్యులు సభలో సమస్యలు లేవనెత్తగా ఆ సమస్యలపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకొని మాట్లాడుకుందామంటూ వారి సమస్యలను దాట వేయించారు. ఈ సమావేశం జిల్లాలో ఉన్న సమస్యలను గాలికి వదిలేసి కేవలం వాలంటీర్ల సేవలను ప్రశంసనీయమంటూ సమయాన్ని వృధా చేశారు. కాకినాడలోని జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశం చైర్మన్ వి వేణుగోపాల్ రావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పంట కాలువలు మూసి వేయబడ్డాయని వాటిలో ఉన్న పూడికను తొలగించాలంటూ ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ రావు ప్రస్తావించారు. జలవనరుల శాఖ అధికారులు పంట కాలువలను పరిశీలించిన దాఖలాలు లేవని వెంటనే వాటిని పరిశీలించి పూడిక తీసి రైతాంగానికి సాగునీరు అందించాలని సూచించారు. అలాగే ఏజెన్సీ ప్రాంతంలో కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వటం లేదని దానివల్ల అర్హులైన వారికి పథకాలు అందటం లేదంటూ ఆయా ప్రాంతాలకు చెందిన జెడ్పిటిసిలు నినదించారు. జగనన్న సురక్ష పథకంలో కూడా ఈ ధ్రువీకరణ పత్రాలు ఇవ్వటం లేదంటూ వారు సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ అంశాన్ని గ్రహించిన కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు వేదికపై ఇద్దరు మంత్రులు ఉన్నారని వారు ఈ విషయంపై కలుగజేసుకొని ఈ సమస్యను పరిష్కరించాలని సూచించారు. సుదీర్ఘకాలం పెండింగ్లో ఉన్న సమస్యలను లేవనెత్తుదామని వచ్చిన జడ్పిటిసిలకు ఈ సమావేశంలో నిరాశకు గురయ్యారు. ఆ తర్వాత డెంగ్యూ నివారణ ఆసుపత్రిని ఆవిష్కరించారు. ఈ సమావేశంలో మంత్రులు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, దాడిశెట్టి రాజా, ప్రభుత్వం చిర్ల జగ్గిరెడ్డి, ఎంపీ వంగా గీత కాకినాడ జిల్లా కలెక్టర్ కృత్తిక శుక్ల, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు, ఎమ్మెల్సీ ఎమ్మెల్సీలు ఐవి రావు, జడ్పీటీసీలు ఎంపీపీలు వివిధ విభాగాలు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కోపరేటివ్ సిబ్బంది దీక్ష విరమణ





యానాం, విజయభాను న్యూస్ : యానాం నియోజకవర్గంలో కోపరేటివ్ సేల్స్ మేన్స్ 30 నెలల బకాయి వేతనాల కోసం చేపట్టిన దీక్ష ఐదో రోజు శనివారం సాయంత్రం పుదుచ్చేరి ప్రభుత్వ అందరి ఉద్యోగ సంఘాల కాంట్ ఫెడరేషన్ యానాం అధ్యక్షుడు చెల్లి గోపీనాథ్, రాష్ట్ర బీసీ సేన ప్రధాన కార్యదర్శి మల్లాడి సత్తిబాబు లు సిబ్బంది కి నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప చేశారు అనంతరం పరిపాలన అధికారి మునిస్వామి ని కలిసి తమ సమస్యలు పరిష్కారం కోరడంతో ఐదు రోజులుగా పుదుచ్చేరి ఉన్నత అధికారులతో, నాయకులతో మాట్లాడు తున్నానని త్వరలో సమస్యలు పూర్తిగా పరిష్కరించే విధంగా చర్యలు చేపడుతున్నామని హామీ ఇచ్చారు. శనివారం దీక్షా శిబిరం వద్ద మల్లాడి బీరాస్వామి, దున్నా చక్రవర్తి,కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు సంగాడి దినేష్, కాటన్ శెట్టి రామ్మూర్తి, తదితరులు సంఘీభావం తెలిపారు.

ఈ సందర్భంగా సిబ్బంది మాట్లాడుతూ...

ఐదు రోజులు ఆందోళనకు తమకు సంఘీభావం తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

# రైతుల సమస్యలపై అధికారులను నిలదీత



కాకినాడ, విజయభాను న్యూస్ : రైతుల సమస్యలపై ప్రజాప్రతినిధులు అధికారులను నిల దీశారు. కాకినాడ జెడ్పి కార్యాలయ సమావేశ హాలులో జెడ్పి చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు అధ్యక్షతన ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా జడ్పి సర్వసభ్య సమావేశం జరిగింది. జడ్పి సమావేశం అని పెట్టి రైతుల సమస్యలపై శ్రద్ధ చూపడం లేదని పిడిఎఫ్ ఎంఎల్సి ఇళ్ల వెంకటేశ్వరరావు అన్నారు. ఉమ్మడి జిల్లా అని చెప్పి కేవలం కాకినాడ జిల్లాకు సంబంధించిన సమాచారాన్ని మాత్రమే నివేదికలో పొందుపర్చారన్నారు. కౌలు రైతులకు ఇచ్చే గుర్తింపు కార్డుల లెక్కల వివరాలు కూడా సమగ్రంగా ఇవ్వలేదన్నారు. జూన్ 1నే కాలువలకు నీటిని విడుదల చేశామని అధికారులు చెబుతున్నా నేటికీ అనేక చోట్ల నారుమళ్లు కూడా సిద్ధం చేయలేని పరిస్థితి నెల కొందన్నారు. గతేడాది కూడా ఇదే మాట చెప్పినప్పటికీ సకాలంలో నీటి విడుదల లేకపోవడంతో అపరాల సాగు జరగలేదన్నారు. సమావేశాల్లో అధికారులు చెబుతున్న అంశా లకు క్షేత్రస్థాయిలో పరిస్థితు లకు పొంతన లేదన్నారు. చిరుధాన్యాల సాగుపై మాటల్లో తప్ప ఆచరణలో శ్రద్ధ కనబర్చట్లే దన్నారు. ఎజెండాలో 31 అంశాలను పొందుపరచగా వ్యవసాయ, ఇరిగేషన్, వైద్య, ఆరోగ్య, గృహ నిర్మాణ సంస్థ, ఆర్ అండ్ బి, విద్యా, ఉపాది హామీ తదితర 8 అంశాలను మాత్రమే సమావేశంలో చర్చించి మమ అనిపించారు. పిఆర్ ఇంజినీరింగ్ శాఖపై మొక్కుబడిగా కానిచ్చారు. విద్యుత్ శాఖపై చర్చ సందర్భంగా పలువురు సభ్యులు అప్రకటిత కరెంటు కోతలపై ధ్వజమెత్తారు.

# దేవాలయ నిర్మాణ పనులు అడ్డగింత



గొలుగొండ, విజయభాను న్యూస్ : మండలంలో ఏఎల్ పురం మేజర్ పంచాయతీ బోయినవారి చెరువులో జరుగుతున్న వెంకటేశ్వరస్వామి దేవాలయ నిర్మాణ పనులను శుక్రవారం దేవాదాయశాఖ, రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారు.

ఈ సందర్భంగా దేవాదాయశాఖ ఇఒ పైల శేఖర్‌బాబు మాట్లా డుతూ, చెరువు గర్భంలో దేవాలయ నిర్మాణం చేపడితే భవిష్యత్‌లో కూలి పోయి భక్తులకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని, దీంతో రెవెన్యూ అదికారులకు ఫిర్యాదు చేశామన్నారు. ఈ మేరకు అధికారులు నిర్మాణ పనులను అడ్డుకున్నారు. దేవాలయం నిర్మాణాన్ని అడ్డుకోవడం ఏమిటని పలువురు ప్రశ్నించడంతో అక్కడి నుంచి అధికారులు వెళ్లి పోయారు.

# మండపేటలో దుర్గాభారు దేశ్‌ముఖ్ జయంతి

మండపేట, విజయభాను న్యూస్ : స్వాతంత్ర్య సమర యోధురాలు, సంఘ సంస్కర్త దుర్గా భారు దేశ్ ముఖ్ జయంతి వేడుకలను స్థానిక సంగమేశ్వర కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ముత్యాల మాణిక్యంబ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గాభారు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి స్వాతంత్ర్య పోరాటంలో ఆమె చేసిన కృషిని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిట్టూరి వెంకట శ్రీధర్. పి శేషారత్నం, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రజల సమస్యలు పరిష్కారానికే జగనన్న సురక్ష

## ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తి రాజు



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : ప్రజల సమస్యలు పరిష్కారానికి సీఎం జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చిన జగనన్న సురక్ష పథకం ద్వారా 11 రకాల సర్టిఫికెట్లను ఇంటి వద్దకే ఇస్తున్నామని ఎలమంచిలి ఎమ్మెల్యే యు వి రమణమూర్తి రాజు అన్నారు. శనివారం మండలంలో తంతడి, దోసూరు సచివాలయాలలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు . గతంలో ప్రభుత్వ పథకాలు పొందాలంటే ప్రజలు అధికారులు చుట్టూ తిరిగేవారన్నారు . నేడు వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకే ప్రభుత్వ పథకాలు అందిస్తున్నామన్నారు. అనంతరం లబ్ధిదారులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ యు సుకుమార్ వర్మ , ఎంపీపీ కోన సంధ్య బుజ్జి, కో జెడ్పిటిసి నర్మాల కుమార్ , వైసిపి మండల పార్టీ అధ్యక్షులు దేశంశెట్టి శంకరరావు, ఆయా గ్రామ సర్పంచ్ లు కూండ్రపు విమలానాయుడు , పిన్నమరాజు వాసు, మాజీ వైస్ ఎంపీపీ ఉమ్మిడి కాసులమ్మ అప్పారావు, ఎంపీటీసీలు శనివాడ జువ్వాలనాయుడు, వైసీపీ నాయకులు బలిరెడ్డి శ్రీను, పైల అప్పలరాజు, సచివాలయ కన్వీనర్ గొర్లె ప్రసన్నకుమార్, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# కోనసీమ జిల్లాలో బోరు నుంచి ఎగసిపడుతున్న గ్యాస్, అగ్నికీలలు



రాజోలు, విజయభాను న్యూస్ : కోనసీమ జిల్లాలోని ఓ ఆక్వా చెరువు వద్ద బోరులోంచి గ్యాస్, అగ్నికీలలు ఎగసిపడటం కలకలం రేపింది. రాజోలు మండలం శివకోటిలోని ఆక్వా చెరువు వద్ద ఈ ఘటన జరిగింది. ఉదయం నుంచి ఈ అగ్నికీలలు, గ్యాస్ ఎగసిపడు తుండటంతో.. స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. 20 అడుగుల మేర ఈ మంటలు ఎగసిపడు తున్నాయి. సమాచారం అందుకున్న ఓఎన్జీసీ రంగం లోకి దిగింది. మంటలార్పేందుకు అగ్నిమాపక, ఓఎన్జీసీ సిబ్బంది తీవ్రంగా శ్రమిస్తున్నారు. అయితే, ఈ ఘటన జరిగిన ప్రదేశంలో గ్యాస్ కోసం గతంలో సెస్మిక్ సర్వే జరిగినట్లు స్థానికులు తెలిపారు. ఆక్వా చెరువుల్లో నీటి కోసం అదే చోట 6 ఏళ్ల కిందట బోరు వేయగా.. రెండు రోజుల కిందట ఈ బోరును మరింత లోతుకు తవ్వారు. దీంతో భూమిలోని గ్యాస్ బయటికి వచ్చి నేడు మంటలు వస్తున్నట్లు అధి కారులు తెలిపారు. పైప్‌లైన్ అయితే గ్యాస్‌ను నిలిపివేసి మంటలను ఆపేవాళ్ల మన్నారు. కానీ, భూమిలో నుంచి నిరంతరంగా గ్యాస్ వస్తుండటంతో.. మంటలు అదుపు చేయడం కష్టంగా మారిందని వెల్లడించారు.

# అట్రాసిటీ కేసులకు సత్వర పరిష్కారం




విజయనగరం, విజయభాను న్యూస్ :ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి అధికారులు, పోలీసులు ప్రత్యేక చొరవ చూపాలని, బాధితులకు సకాలంలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదేశించారు. కలెక్టరేట్ ఆడి టోరియంలో జిల్లా విజిలెన్స్ అండ్ మాని టరింగ్ కమిటీ సమావేశం జరిగింది. దళితుల కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలని, శ్మశాన వాటికలను ఏర్పాటు చేయాలని పలువురు సభ్యులు విజ్ఞప్తి చేశారు. కొన్ని ప్రైవేటు పాఠశాలల్లో విద్యాహక్కు చట్టం సరిగ్గా అమలు కావడం లేదని కలెక్టర్ దృష్టికి తీసుక రాగా, పరిశీలించాలని డీఈవో లింగేశ్వరరెడ్డికి ఆదేశించారు.

బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీకి సంబంధించి నివేదిక అందజేయాలని సాంఘిక సంక్షేమ శాఖ డీడీని కోరారు.

ఎస్పీ దీపిక ఎం.పాటిల్, జేసీ మయూర్ అశోక్, డీఆర్వో గణపతిరావు, ఆర్డీవో ఎం.సూర్యకళ, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకురాలు రత్నం పాల్గొన్నారు.

# టీడీపీ ప్రచార కారును ప్రారంభించిన పూసపాటి అశోక్ గజపతిరాజు



విజయనగరం, విజయభాను న్యూస్ : తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ప్రజలకు ఇస్తున్న భవిష్యత్తుకు గ్యారంటీ హామీలలో భాగంగా... చంద్రబాబు నాయుడు మహిళల కోసం ఇచ్చిన మహాశక్తి పథకాల ప్రచారం నిమిత్తం స్టిక్కరింగ్ చేసిన కారును శనివారం స్థానిక పార్టీ కార్యాలయం అశోక్ బంగ్లాలో పొలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతి రాజు పరిశీలించి ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో విజయనగరం జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు, జిల్లా కార్యాలయ కార్యదర్శి రాజేష్ బాబు, గంటా పోలి నాయుడు, వేచలపు శ్రీనివాసరావు, కనకల మురళీమోహన్, నియోజకవర్గం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# మామిడిపండుతో లాభాలు మెండు





పండ్లల్లో రారాజు మామిడిపండు. ఇది నోటికి రుచికరంగా, కంటికి అందంగా ఉండడమే కాకుండా అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది. ఈ పండులో ఉండే న్యూట్రీషియన్లు వ్యాధి నిరోధకతను పెంచడంలో గొప్పగా సహాయపడుతుంది. ఈ పండు తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు తెలుసుకుందాం..

భోజనం తర్వాత చాలామంది మామిడి పండ్లు తింటారు. ఈ పండులో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణవాహికలోని ఆహారాన్ని స్ఫటికాలుగా విచ్ఛిన్నం చేసి త్వరగా జీర్ణం కావడానికి సహాయపడుతుంది. ఇది అజీర్ణం, అరుగుదల సరిగా లేకపోవడం వంటి జీర్ణ సంబంధ సమస్యలను తగ్గిస్తుంది.

మామిడిలో ఐరన్ సమృద్ధిగా లభిస్తుంది. అందువల్ల రక్తహీనత సమస్యతో మామిడిపండ్లను తీసుకోవడం ద్వారా మంచి ఫలితాన్ని పొందవచ్చు. ఇందులో ఉండే కాపర్ ఎర్ర రక్తకణాల వృద్ధికి దోహదపడుతుంది.



మామిడిపండులో శరీరంలోని రోగనిరోధక శక్తిని పెంచే బిటాకెరోటిన్ అనే పదార్థం సమృద్ధిగా ఉంది. ఇది మన శరీరంలోని రోగనిరోధక శక్తిని పెంచి శరీరాన్ని బలోపేతం చేస్తుంది.

మామిడిపండ్లలో ఎసిడిటిని తగ్గించే లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. వీటిలో ఉండే మాలిక్ యాసిడ్, సిట్రిక్ యాసిడ్‌ను కలిగి ఉండటం వల్ల ఇది ఎసిడిక్ లెవల్స్‌ను నియంత్రణలో ఉంచుతుంది.

మామిడిపండ్లు జీర్ణక్రియను మెరుగుపరచడంతో పాటు మెటబాలిక్ రేటును పెంచుతాయి. నడుము చుట్టూ ఉన్న కొవ్వును కరిగిస్తాయి.


మామిడి పండ్లలో ఉండే పొటాషియం, మెగ్నీషియం అధిక రక్తపోటు సమస్యను నివారిస్తాయి. విటమిన్ సి, ఫైబర్, పెక్టిన్ శరీరంలో హాని చేసే కొలస్ట్రాల్‌ని తగ్గిస్తాయి.

ఈ పండులో న్యూట్రీషియన్లు, ఆంటీయాక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ప్రొస్టేట్ క్యాన్సర్‌ను నివారించగలిగిన శక్తి సామర్థ్యాలు ఇందులో పుష్కలంగా ఉన్నాయని పరిశోధనలో తేలింది. పురుషుల్లో కనిపించే లుకేమియా, ఇతర రకాల క్యాన్సర్లను ఎదుర్కొనే గుణాలు మామిడిపండ్లలో ఉన్నాయి.

మామిడి పండును తినడం వల్ల నోటిలోని చెడు బ్యాక్టీరియా నశిస్తుంది. దంతాలు శుభ్రపడతాయి. పంటిపై ఎనామిల్ కూడా దఢంగా ఉంటుంది. పంటినొప్పి, చిగుళ్ల నుండి రక్తం కారడం వంటి ఇతర చిగుళ్ల సమస్యలు దూరమవుతాయి.

# ఎండలో బయలుదేరే ముందూ పుచ్చకాయ ముక్కలు తిన్నారంటే..





ప్రపంచవ్యాప్తంగా దొరికే పుచ్చకాయలు వేసవితాపాన్ని తీర్చుకోవడానికి బాగా పనికొస్తాయి. ఏ వేళలోనైనా తీసుకోవడానికి అనువుగా ఉంటాయి. పుచ్చకాయలు దాదాపు సంవత్సరమంతా దొరికేవే అయినా, వేసవిలో వీటి వినియోగం చాలా ఎక్కువగా ఉంటుంది. ఎండలో బయలుదేరే ముందు కాసిని పుచ్చకాయ ముక్కలు తిన్నట్లయితే వడదెబ్బ నుంచి రక్షణగా ఉంటుంది.పుచ్చకాయల వల్ల కలిగే ఇతర ప్రయోజనాలు

ఎండ వల్ల కమిలిపోయిన చర్మానికి పుచ్చకాయ గుజ్జు పట్టిస్తే త్వరగా మానుతుంది.

మిగిలిన పండ్ల కంటే పుచ్చకాయల్లో నీటిశాతం చాలా ఎక్కువ కాబట్టి, బరువు తగ్గాలనుకునే వారికి చక్కని ఫలహారంగా పనికొస్తాయి.

పుచ్చకాయల్లో పుష్కలంగా ఉండే బీటాకెరోటిన్లు కంటిచూపు సమస్యలను నివారిస్తాయి.ఇందులోని విటమిన్లు, ఖనిజలవణాలు రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయి.

పుచ్చకాయ ముక్కలను తీసుకున్నా, పుచ్చకాయ రసాన్ని తీసుకున్నా మంచిదే.

# అందం రెట్టింపు చేసే గ్రీన్ టీ





# ఆరోగ్య చిట్కాలు...



వాజిలైన్ లో రెండు చుక్కల విటమిన్ ఈ నూనె ను కలిపిన మిశ్రమం చివర్ల చిట్లిపోయిన వెంట్రుకలకు, ముఖం మీద నల్లటి మచ్చలకు మంచి ముందుగా పనిచేస్తుంది.

- రాగి పాత్రలలో నీటిని కానీ, ఆహారాన్ని కానీ తీసుకోవటం వల్ల కంటి చూపు మెరుగవుతుంది. ఇంకా, ఏజింగ్ లక్షణాలను కూడా దూరం చేస్తుంది.
- నానబెట్టిన వాల్ నట్స్ ను ప్రతి రోజు ఉదయం పూట తీసుకుంటే శరీరబరువు అదుపులో ఉంటుంది, జుట్టు బాగా పెరుగుతుంది, ఇంకా జ్ఞాపక శక్తి మెరుగవుతుంది.

# వేసవిలో వడదెబ్బ తగలకుండా కాపాడే ఆహారాలు ఇవి



వేసవిలో చాలా మంది వడదెబ్బ బారిన పడుతుంటారు. వడదెబ్బ తగలకుండా ఉండాలంటే కొన్ని ఆహార పదార్థాలు తీసుకుంటే ఆరోగ్యానికి ఎంతో మంచిది. మరి అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

వేసవిలో మీ శరీరాన్ని చల్లగా ఉంచుకునేందుకు గుమ్మడికాయ, దోసకాయ తినాలి. ఇవి మీ శరీరాన్ని చల్లగా ఉంచుతాయి.

సబ్జా గింజలల్లో పీచు, ప్రొటీన్లు ఎక్కువగా ఉండటం వల్ల అవి శరీరంలోని వేడిని తగ్గించి చల్లగా ఉంచుతాయి.

నారింజ, నిమ్మకాయలు, వంటివి తీసుకోవడం వల్ల మీ శరీరంలో ఎలక్ట్రోలైట్స్ స్థాయిలు బాగుంటాయి.

పెరుగులో పోషకాలు పుష్కలంగా ఉండటం వల్ల అది శరీరాన్ని చల్లగా ఉంచి ఆరోగ్యాన్ని కాపాడుతుంది.

వేసవిలో నిమ్మరసం తీసుకోవడం వల్ల అవి శరీరం లోపలి నుండి మీకు తాజాదనాన్ని అందించేందుకు సహాయపడతాయి. శరీరాన్ని కూల్ గా ఉంచుతాయి.

ఇంకా పుచ్చకాయ, కొబ్బరి నీళ్లు వంటివి తీసుకుంటే మీకు అలసట అనేదే తెలీదు. శరీరం చల్లగా ఉంటుంది.

# అధిక రక్తపోటు ఉన్నవారు వీటిని తీసుకోకూడదు...!



అధిక రక్తపోటు గతంలో వృద్ధులలో కనుగొనబడింది. అయితే ఇప్పుడు యూత్ లో కూడా దర్శనమిస్తోంది. అధిక బీపీ సమస్యకు కారణం రెగ్యులర్ డైట్ లేకపోవడం, జీవనశైలిలో తేడాలు. అయితే, చాలా మంది ఈ సమస్యను సీరియస్‌గా తీసుకోరు. అయినప్పటికీ, అధిక రక్తపోటుకు చికిత్స చేయకుండా వదిలేస్తే ప్రాణాంతకం కావచ్చు. అధిక బీపీ ఉన్నవారు ఈ క్రింది పదార్థాలకు దూరంగా ఉండాలి.

ఉప్పులో సోడియం ఎక్కువగా ఉండటం వల్ల అధిక రక్తపోటు రోగులకు ఉప్పు శత్రువుగా చెబుతారు. అధిక రక్తపోటు ఉన్న రోగులలో ఉప్పు తీసుకోవడం తగ్గించాలి. కొందరికి ఆహారం మీద ఉప్పు చల్లడం అలవాటు. అటువంటి పదార్థాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ తీసుకోకూడదు. ఆహారంలో సముద్రపు ఉప్పుకు బదులుగా రాతి ఉప్పును ఉపయోగించడం మంచిది. ప్రాసెస్ చేసిన మాంసాన్ని వాడకూడదు. ఎందుకంటే ఇందులో సోడియం కంటెంట్ కూడా ఎక్కువగా ఉంటుంది. దానిని కాపాడేందుకు ఉప్పు కలుపుతారు. కాబట్టి, ప్రాసెస్ చేసిన మాంసాన్ని తినకూడదు. ఇది కాకుండా సాస్, ఊరగాయ, చీజ్ లేదా బ్రెడ్‌తో మాంసాన్ని తినడం వల్ల సమస్య వేగంగా పెరుగుతుంది. కాబట్టి బీపీ ఎక్కువగా ఉన్నవారు ప్రాసెస్ చేసిన మాంసానికి దూరంగా ఉండాలి. కాఫీలోని కెఫిన్ రక్తపోటును పెంచడానికి పనిచేస్తుంది. అందువల్ల, అధిక రక్తపోటు ఉన్న రోగులకు కాఫీ తాగమని నిపుణులు సలహా ఇవ్వరు. మీకు అధిక రక్తపోటు సమస్య ఉంటే, కాఫీని మానేయడం మంచిది.

## కిడ్నీస్టోన్స్ ను తొలగించండి ఇలా ?



ఇటీవలి కాలంలో కిడ్నీలో రాళ్లు ఎక్కువవుతున్నాయి. ఎక్కువ పని గంటలు, శరీరానికి సరిపడా నీరు అందకపోవడం వల్ల ఈ సమస్య వస్తుంది. కిడ్నీ స్టోన్ యొక్క లక్షణాలు ఏమిటో తెలుసు కుందాం.విపరీతమైన వెన్నునొప్పి, కడుపునొప్పి, మూత్ర విసర్జనలో హెచ్చుతగ్గులు, మూత్రనాళంలో మంట, గులాబీ, ఎరుపు లేదా తెలుపు మూత్రం, మూత్రంలో దుర్వాసన, తరచుగా మూత్రవిసర్జన వంటి లక్షణాలు ఉంటాయి.అదనంగా, ఇన్ఫెక్షన్ తర్వాత వికారం, వాంతులు, చలి మరియు జ్వరం మూత్రపిండాల్లో రాళ్ల ఉనికిని సూచిస్తాయి. కిడ్నీలో రాళ్లను మందులతో తొలగించవచ్చు. అయితే ఈ లక్షణాలు స్వల్పంగా ఉంటే ఇంట్లోనే చికిత్స చేయవచ్చు. ఎలాగో తెలుసుకుందాం.ఆయుర్వేదం- కిడ్నీలో రాళ్లను వదిలించుకోవడానికి ఒక వ్యక్తి క్రమం తప్పకుండా నిమ్మరసం తాగాలని పరిశోధనలు చెబుతున్నాయి. నిమ్మకాయలో సిట్రిక్ యాసిడ్ ఉంటుంది. ఇది కాల్షియం నుండి రాళ్ళు ఏర్పడకుండా శరీరం నిరోధిస్తుంది. సిట్రిక్ యాసిడ్ రాయిని విచ్ఛిన్నం చేస్తుంది మరియు దానిని బయటకు పంపుతుంది.నిమ్మరసం వల్ల శరీరానికి చాలా ప్రయోజనాలు ఉన్నాయి. లెమన్ వాటర్ రెగ్యులర్ గా తీసుకోవడం వల్ల శరీరంలోని బ్యాక్టీరియా నశిస్తుంది. నిమ్మరసంలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది, ఇది రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. ఆయుర్వేద శాస్త్రాలలో తులసికి చాలా ప్రాముఖ్యత ఉంది. తులసి ఆకులలో ఎసిటిక్ యాసిడ్ ఉంటుంది, ఇది మూత్రపిండాల్లో రాళ్లను కరిగించి నొప్పిని తగ్గిస్తుంది. తులసి ఆకులలో శరీరజీర్ణవ్యవస్థను మెరుగుపరచడానికి ఉపయోగించే అనేక పోషకాలు ఉన్నాయి.తులసి ఆకులు శరీరంలో ఎలాంటి వాపునైనా తగ్గిస్తాయి. తులసి ఆకు రసంలో యాంటీఆక్సిడెంట్, యాంటీ బాక్టీరియల్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి, ఇవి శరీరంలో మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడతాయి. అయితే, అన్ని మూత్రపిండాల్లో రాళ్లు ప్రారంభ దశలో పని చేయవు. వ్యాధి ముదిరిన తర్వాత తప్పకుండా వైద్యుడిని సంప్రదించండి.

రాగిజావను పాలు, బెల్లం, యాలకుల పొడితో కలిపి కాచుకుని తాగే అలవాటు ఉందా.. అయితేవేసవి కాలం రాగానే చాలామంది రాగిజావ తాగుతుంటారు.రాగిజావ నిజంగా ఆరోగ్య ప్రదాయినే. వేసవిలో రోజుకోసారి రాగిజావ తీసుకోవడం వల్ల కడుపులో చల్లగా ఉండటంతోపాటు మరెన్నో లాభాలు ఉన్నాయి.




## బరువు తగ్గాలా..?

# ఈ చిట్కాలు పాటించండి..!



చాలా మంది కొంచెం లావు అయితే చాలు అయ్యో చాలా లావు అయిపోయామని హైరానా పడిపోతుంటారు. శరీరం నాజుగ్గా ఉంచుకోవడం కోసం కొంత మంది ప్రయత్నిస్తే.. మరి కొంతమంది ఆరోగ్యం కోసమంటారు. ఇంకొంత మంది సెక్సీగా కనబడటానికి అంటుంటారు. వయసుకు మించిన బరువు ఉండటం మన ఆరోగ్యానికి హానికరం. ఇందుకోసం తిండి మానేస్తుంటారు. డైటింగ్ చేస్తుంటారు. ఫలితంగా ఆరోగ్యాన్ని చెడగొట్టుకుంటారు. డైటింగ్ చేయకుండా, తిండి మానేయకుండా శరీరం బరువు తగ్గాలంటే ఈ చిట్కాలు పాటించండి.

ఆహారంలో ఉప్పు, చక్కెరను వీలైనంత తక్కువగా వాడేలా చూసుకోవాలి. ఇది శరీరం బరువు కోల్పోయే ప్రక్రియను సులభతరం చేస్తుంది. మార్పులు కూడా త్వరగా కనిపిస్తాయి. ఎక్కువ ఉప్పు తీసుకోవడం వల్ల శరీరంలో నీరు నిలుపుకునే సమస్య ఏర్పడి శరీరంలో వాపు సమస్య వస్తుంది. ధాన్యాల కన్నా చక్కెరలు మన శరీరంలో కొవ్వును ఐదు రెట్లు వేగంగా పెంచుతుందని పరిశోధనలు చెప్తున్నాయి. అందుకని ఉప్పు, చక్కెరలు తగ్గించడం ద్వారా శరీరం బరువును తగ్గించుకోవచ్చు.



నీరు దివ్యౌషధం. ఎంత ఎక్కువగా నీరు తాగితే అంత ఆరోగ్యంగా ఉంటాం. సాధారణంగా డ్రింక్స్ అంటే మనలో చాలా మంది ఎక్కువగా పంచదార కలపిన జ్యూసులు, సోడా, ఎనర్జీ డ్రింక్స్ తాగడంపై ఆధారపడతారు. దాంతో శరీరంలో అదనంగా మరి కొంత కొవ్వు ఏర్పడుతుంది. అలా కాకుండా నీళ్ళను ఎక్కువగా తాగడం అలవాటు చేసుకోవాలి. నీళ్లు తాగడం వల్ల సైడ్ ఎఫెక్ట్సు ఉండవు. రక్తంలోని సోడియం నిల్వలు పల్చబడతాయి. అయితే, ఒకేసారి ఎక్కువగా తాగకుండా.. కొంచెం కొంచం తాగుతూ ఉండాలి.

సరైన ఆహారాన్ని సరైన సమయానికి తినడం కూడా మనకు ఆరోగ్యాన్ని తెచ్చిపెడుతుంది. తినే సమయాన్ని సరిచేయడం ద్వారా ఆ సమయంలో ఆకలిని నియంత్రించగలుగుతాం. తినే సమయాలను నిర్ణయించకపోతే ఏదైనా తినడం అలవాటు అవుతుంది. దీనివల్ల కొవ్వు పెరుగుతుంది. అలాకాకుండా నిత్యం ఒకే సమయానికి తినడం అలవాటు చేసుకోవాలి. ప్లేట్‌లో సమతుల్య ఆహారం ఉండేలా చూడాలి. నిత్యం పండ్లు తినడం చాలా మంచిది. కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉండే ఆహారాలను తినడం వల్ల ఆకలి వేయకుండా శరీరం బరువు తగ్గించుకోవచ్చు.

ఇక నిద్ర కూడా మన శరీరం బరువును నియంత్రించడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. నిద్ర లేకపోవడం ఊబకాయానికి దారితీస్తుంది. అలాగే దినచర్యను పాడు చేస్తుంది. నిద్ర లేకపోవడం వల్ల శరీరంలో బరువును నియంత్రించే లెప్టిన్ అనే హార్మోన్ స్థాయి తగ్గుతుంది. ఊబకాయం వేగంగా పెరుగుతుంది. అందుకని ప్రతిరోజూ 6 నుంచి 7 గంటల నిద్ర ఉండేలా చూసుకోవాలి.



శరీరం బరువు తగ్గించుకోవడంలో వ్యాయామానికి పెద్ద పాత్ర ఉన్నది. అందుకని వ్యాయమం చేయడాన్ని మిస్సవ్వద్దు. రన్నింగ్, జాగింగ్, స్కిప్పింగ్ వంటి వ్యాయామాలు.. శరీరం బరువు తగ్గించడంలో కీలకంగా పనిచేస్తాయి. ప్రభావం కూడా చాలా వేగంగా ఉండి ఎక్కువ కాలం ఉంటుంది. దుమ్ము దులపడం, కడగడం, తోట పని చేయడం, నీళ్లు నింపడం వంటి ఇంటి పనులను చేయడం ద్వారా చాలా క్యాలరీలు కరిగించుకోవచ్చు.

# స్వరూపానందేంద్ర స్వామి వారు గురువుల ఆరాధన



ఋషికేష్ (విజయభాను న్యూస్): తమ పరమ గురువులు సచ్చిదానందేంద్ర సరస్వతీ స్వామి ఆరాధన మహోత్సవాలను రిషికేష్ ఆశ్రమంలో శనివారం విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి వారు శాస్త్రోక్తంగా నిర్వహించారు. చాతుర్మాస్య దీక్ష కోసం స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వాములు ప్రస్తుతం రిషికేష్ లో ఉన్నారు. సచ్చిదానందేంద్ర సరస్వతీ స్వామి వారిని స్మరిస్తూ హారతులిచ్చి పూజలు నిర్వహించారు. విశాఖ శ్రీ శారదాపీఠం గురు పరంపరలో అత్యంత ముఖ్యులు సచ్చిదానందేంద్ర స్వామివారు. పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామివారికి ఆయన పరమ గురువులు. ఆయన సమాధి పొందిన రోజును ఆరాధనా మహోత్సవంగా నిర్వహించడం ఆనవాయితీ.

# స్థాయి సంఘం ఎన్నికల బరిలో 20 మంది అభ్యర్థులు



విశాఖపట్నం (విజయభాను న్యూస్): మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ స్థాయి సంఘం ఎన్నికల బరిలో 20 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. 15వ తేదీ (శనివారం) మధ్యాహ్నం మూడు గంటల వరకు నామినేషన్ ఉపసంహరణ తుది గడువు వరకు అభ్యర్థులు ఎవరు తమ నామినేషన్ పత్రాలను ఉపసహరించుకోనందున నామినేషన్లు వేసిన అభ్యర్థులందరూ పోటీలో ఉన్నట్లు తెలిపారు. స్థాయి సంఘం ఎన్నికల పోటీలో అక్రమాని పద్మ, ఉరికిటి నారాయణ రావు, కోడిగుడ్ల పూర్ణిమ, కంటిపాము కామేశ్వరి, గుడ్ల విజయ సాయి, గోడి విజయలక్ష్మి, చల్లా రజిని, నొల్లి నూకరత్న, పిసిని వరాహ లక్ష్మీనరసింహ%శీ%, పిళ్లా మంగమ్మ, పీలా లక్ష్మీ సౌజన్య, బట్టు సూర్యకుమారి, బల్ల లక్ష్మణరావు, బల్ల శ్రీనివాసరావు, బొమ్మిడి రమణ, భూపతి రాజు సుజాత, మద్దెల రామలక్ష్మి, ముక్కా శ్రావణి, శరగడం రాజశేఖర్, శ్రీనివాసరావు గంధం అభ్యర్థులు ఉన్నారన్నారు. ఈనెల 19వ తేదీన ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, అదే రోజు ఓట్ల లెక్కింపు ఫలితాలు ప్రకటించడం జరుగుతుందన్నారు.

# మహిళా ద్రోహులు చంద్రబాబు, పవన్ కళ్యాణ్

- గ్రామ వాలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శం - టీడీపీ ది మహాశక్తి కాదు మాయాశక్తి
- చంద్రబాబుది మహిళా కక్షపాత పాలన.. జగన్ ది మహిళా పక్షపాత పాలన
- జగనన్న పరిపాలనలో మహిళా సాధికారత సాధ్యమైంది
- పవన్ కళ్యాణ్ వారాహి యాత్రను నారాహి యాత్రగా పేరు మార్చుకోవాలి
- వాలంటీర్లకు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ బహిరంగ క్షమాపణ చెప్పాలి

- ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి డిమాండ్



విశాఖపట్నం (విజయవాడ న్యూస్): రాష్ట్రంలో ప్రజలను, మహిళలను తప్పుదోవ పట్టిస్తున్న టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మహిళా ద్రోహులుగా చరిత్రహీనులవుతున్నారని ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి ఆరోపించారు. శనివారం స్థానిక మద్దిలపాలెంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి మాట్లడుతూ గడిచిన నాలుగేళ్లుగా సీఎం జగన్మోహన్ రెడ్డి సరికొత్త ఆలోచనలతో, నూతన సంస్కరణలతో పరిపాలనలో విప్లవాన్ని తీసుకొచ్చారని రాష్ట్రంలోని ప్రజలందరూ మా నమ్మకం నువ్వే జగన్, మా భవిష్యత్ నువ్వే జగనన్న అంటున్నారు. ఏ జాతీయ మీడియా సర్వేలు చూసినా వచ్చే ఎన్నికల్లో మళ్లీ వైయస్ఆర్సీపీ క్లీన్ స్వీప్ చేస్తుందని సర్వేలు వెలువడడంతో ప్రతిపక్ష పార్టీలైన టిడిపి, జనసేన జగన్ ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. దేశానికే ఆదర్శమైన గ్రామ వాలంటీర్ వ్యవస్థపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. సచివాలయ వ్యవస్థను సీఎం జగన్ తీసుకొచ్చారు. ఇలాంటి వ్యవస్థ దేశంలో ఎక్కడా లేదు. అత్యంత పారదర్శకంగా, ఎక్కడా అవినీతికి తావులేకుండా ప్రజలకు నేరుగా డీబీటీ ద్వారా పథకాలు వాలంటీర్, సచివాలయ వ్యవస్థ ద్వారా అందుతున్నాయి. అలాగే పథకాల అమలులో ఒక్క శాతం లబ్ధిదారుడు కూడా మిగిలిపోకూడదని జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టి ప్రతి లబ్ధిదారుడికి న్యాయం చేస్తున్నారు. ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూర్చే గొప్ప పరిపాలన అందిస్తున్న సీఎం జగన్ కు ప్రలజందరూ నీరాజనాలు పలుకుతున్నారు. వాలంటీర్ వ్యవస్థ ద్వారా సంక్షేమ పథకాలు పారదర్శకంగా, నేరుగా ప్రజల్లోకి వెళ్తున్నాయి కాబట్టే చంద్రబాబు, పవన్ కల్యాణ్ వాలంటీర్ వ్యవస్థను అడ్డుకోవాలని దారుణంగా, నీచంగా మాట్లాడుతున్నారు. 75 ఏళ్ల వయసు, 44ఏళ్ల అనుభవం ఉన్న చంద్రబాబు వాలంటీర్లను ఉద్దేశించి ఆ విధంగా మాట్లాడవచ్చా? వాలంటీర్లు కుటుంబాల్లో గొడవలు సృష్టిస్తున్నారు అని మాట్లాడుతున్నారే ఏ వాలంటీర్ వచ్చి మీ కుటుంబంలో గొడవలు సృష్టించారు బాబు అని అమే ప్రశ్నించారు. కుటుంబాల్లో గొడవలు సృష్టించడం, సొంత మామని వెన్నుపోటు పొడవడం, సొంత భార్యను అడ్డంపెట్టుకుని మామను గద్దెదించి సీఎం అవడం నారా వారికే సాధ్యమైంది అన్నారు.

టీడీపీ మహిళ అధ్యక్షురాలు అనిత మాటలు, భాష చూసి మహిళలందరూ సిగ్గుపడుతున్నారు. ఆడవారిని వాలంటీర్లు లోబర్చుకుంటున్నారని అనడానికి సిగ్గులేదా అని ఆమె అన్నారు. వాలంటీర్లను చులకన చేసి, అవమానించి మాట్లాడిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్ వాలంటీర్లకు, ముఖ్యంగా మహిళా వాలంటీర్లకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

మహిళల్లో అయితే సీఎం జగన్ ఇమేజ్ ఎవరెస్ట్ శిఖరమంతగా పెరిగిందన్నారు. ఎల్లోమీడియా రేటింగ్స్, చంద్రబాబు ట్రైనింగ్, పవన్ కల్యాణ్ ప్రాంప్టింగ్ ముగ్గురు కలిపి వైకాపా ను టార్గెట్ చేసి మాట్లాడుతున్నారన్నారు. చంద్రబాబు మహిళల కోసం ఏర్పాటు చేసిన మహాశక్తి కార్యక్రమాన్ని చూసి మహిళలు నవ్వుకుంటున్నారని అది మహాశక్తి కాదు మాయ శక్తిగా ఆమె అభివర్ణించారు. 2014లో అధికారంలోకి వచ్చే ముందు రూ.14,500కోట్లు డ్వాక్రా రుణమాఫీ చేస్తానని మోసం చేసిన వ్యక్తి చంద్రబాబు, సున్నావడ్డీ పథకాన్ని ఎత్తివేసిన మహిళా ద్రోహి చంద్రబాబు. మహిళలు చదువుకోకుండా అడ్డుకోవడానికి.. ఫీజు రీయింబర్స్ మెంట్ లో కోతలు విధించిన వ్యక్తి చంద్రబాబు.టీడీపీ పాలనలో అడుగడుగునా మహిళలకు రక్షణ లేకుండా వారిపై ఎన్నో దాడులు జరిగాయని, కాల్ మనీ సెక్స్ రాకెట్ లో కొన్ని వేల మంది మహిళలు ఎంతో ఇబ్బందిపడ్డారు, ఆత్మహత్యలు చేసుకున్నారని గుర్తు చేశారు. ప్రపంచ సైకోల సంఘానికి గౌరవ అధ్యక్షుడిగా చంద్రబాబును ఎన్నుకోవాలని ఆమె దుయ్యబట్టారు. టీడీపీ మేనిఫెస్టో ఔట్ డేటెడ్ ప్రొడక్ట్ లాంటిదని వారంటీ లేని ప్రొడక్ట్ బాబు మాటలను ఎవరూ నమ్మొద్దు అని ఆమె అన్నారు. జగనన్న ప్రవేశపెట్టి, అమలు చేస్తున్న పథకాలను కాపీ కొడితే కానీ మీ మేనిఫెస్టో తయారుకాలేదు. అలాంటి మీకు మా జగనన్న పథకాలను కామెంట్ చేసే అర్హత లేదు. నమ్మకానికి బ్రాండ్ అంబాసిడరైన సీఎం జగన్ మేనిఫెస్టోను భగవద్గీత, బైబిల్, ఖురాన్ లా భావించి 99శాతం అమలు చేసిన గొప్ప ముఖ్యమంత్రి మా జగనన్న, ఆడబిడ్డలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి రాష్ట్రంలో ఆడపడుచులకు కుటుంబంలో పెద్ద అన్నగా నిలిచారన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేస్తున్న వారాహి యాత్ర పేరును మార్చి నారాహి యాత్రగా పెట్టుకోవాలని ఆమె సూచించారు. ప్రజా సమస్యలను ప్రశ్నించాల్సింది పోయి, నిస్వార్థంగా పనిచేస్తున్న వాలంటీర్లను అవమానించడం బాధాకరమన్నారు. సంస్కారం గురించి పవన్ మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. మీ తల్లిని చంద్రబాబు, లోకేష్ అవమానిస్తే వారితో పొత్తు పెట్టుకోవడం కోసం ఇంటికి వెళ్లి మంతనాలు చేసి, మీ తల్లిని అవమానించిన మీరు సంస్కారం గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. చంద్రబాబు, పవన్ ఎవరికీ కూడా జగన్ గురించి మాట్లాడే అర్హత లేదని వరుదు కళ్యాణి సూచించారు.

# మెరుగైన పోర్ట్ కనెక్టివిటీ కోసం మౌలిక సదుపాయాల అభివృద్ధి

## ఎంపీ జీవీఎల్ కృషిని కొనియాడిన విశాఖ పరిశ్రమ ప్రతినిధులు





విశాఖపట్నం (విజయభాను న్యూస్): ఓడరేవులు, పారిశ్రామిక పార్కులు మరియు సెజ్‌ల కోసం 24/7 హైవే కనెక్టివిటీని అభివృద్ధి చేయడంపై బిజెపి ఎంపి(రాజ్యసభ) జివిఎల్ నరసింహారావు చొరవతో విశాఖపట్నంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మౌలిక సదుపాయాల కల్పన, భారీ వాహనాల నిలిపివేత, పోర్టుకు నేరుగా అంతరాలు లేని అనుసంధానానికి తక్షణ, దీర్ఘకాలిక పరిష్కారాలపై చర్చించారు. ప్రధానమంత్రి గతి శక్తి యోజన కింద గౌరవనీయులైన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆలోచనకు అనుగుణంగా విశాఖపట్నం యొక్క మౌలిక సదుపాయాల అభివృద్ధిని సాధించే దిశగా ఈ సమావేశం జరిగింది. విశాఖపట్నం, గంగవరం ఓడరేవుల సీనియర్ ప్రతినిధులు, షిప్పింగ్, లాజిస్టిక్స్ పరిశ్రమల ప్రతినిధులు, కస్టమ్స్ అండ్ క్లియరెన్స్ ఏజెంట్లు, ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్ ప్రతినిధులు, ఎన్‌హెచ్ఏఐ సీనియర్ అధికారులు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా శ్రావణ్ షిప్పింగ్ ఎండి జి.సాంబశివ రావు మాట్లాడుతూ కార్గోను నిలిపివేయకూడదని మరియు దీర్ఘకాలిక పరిష్కారం కోసం ప్రధానమంత్రి గతి శక్తి ఆధ్వర్యంలో రెండు దశల్లో రహదారి మౌలిక సదుపాయాల విస్తరణ తక్షణ అవసరాన్ని తెలియచేశారు. ఎపి ఛాంబర్స్ విశాఖపట్నం జోన్ ఛైర్మన్ కెఆర్బి ప్రకాష్ మాట్లాడుతూ సరిపడా రాక్ ల లభ్యత లేని సమస్యను వెంటనే పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఇతర సభ్యులలో రాగం కిషోర్ (సీఈఓ, వైజాగ్ సీపోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్), ఆంధ్రప్రదేశ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ విశాఖపట్నం చాప్టర్ చైర్మన్ కె ఆర్ బి ప్రకాష్), ఎన్. హెచ్. ఏ. ఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రభాత్ రంజన్ తదితరులు ఉన్నారు. ఎంపీ జీవీఎల్ నరసింహారావు అధ్యక్షతన రెండు గంటల పాటు సమావేశం జరిగింది. ప్రస్తుతం విశాఖపట్నం, గంగవరం ఓడరేవులకు 24X7 కనెక్టివిటీ లేకపోవడంతో వ్యాపార, పరిశ్రమలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, దీంతో వ్యాపార, విశాఖ ఆర్థిక వ్యవస్థకు తీవ్ర అంతరాయం ఏర్పడిందని పరిశ్రమ ప్రతినిధులు పేర్కొన్నారు. ఎంపీ జీవీఎల్ నరసింహారావు తో పాటు ఎన్‌హెచ్ఏఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ మాట్లాడుతూ పోర్ట్ కనెక్టివిటీని మెరుగుపరచడానికి భారత ప్రభుత్వం ఇప్పటికే వివిధ జాతీయ రహదారుల ప్రాజెక్టులను మంజూరు చేసిందని పేర్కొన్నారు. ఇందులో కాన్వెంట్ జంక్షన్ నుండి 4 కిలోమీటర్ల ఎలివేటెడ్ కారిడార్‌తో 10 కిలోమీటర్ల పొడవైన 12 లేన్ జాతీయ రహదారిని రూ.800 కోట్లతో 18 నెలల్లో పూర్తి చేయడానికి మరియు 1,000 కోట్లతో 12.5 కిలోమీటర్ల పొడవైన గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారిని త్వరలో ప్రారంభించనున్నారు అనీ అదనంగా, పాత జాతీయ రహదారి 16 (NH 16)లో షీలానగర్ నుండి అనకాపల్లి వరకు 21 కిలోమీటర్ల పొడవునా ట్రాఫిక్ ప్రవాహాన్ని సులభతరం చేయడానికి మూడు ఫ్లైఓవర్లు ప్లాన్ చేయబడ్డాయి అని తెలియచేశారు.

షీలానగర్ మరియు గాజువాక మధ్య మెరుగైన కనెక్టివిటీ కోసం ఎలివేటెడ్ కారిడార్ మరియు అనకాపల్లి వద్ద కొత్త జాతీయ రహదారి విస్తరణకు గంగవరం పోర్టుకు మెరుగైన కనెక్టివిటీతో సహా కొన్ని కొత్త ప్రాజెక్టులను పరిశ్రమల ప్రతినిదులు సూచించారు. ఎంపీ జీవీఎల్ నరసింహారావు ప్రతిపాదిత రహదారులను పరిశీలించాలని ఎన్.హెచ్.ఏ.ఐ అధికారులను కోరారు.

మరియు ప్రతిపాదిత కొత్త ప్రాజెక్టులను కొనసాగించడానికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలతో చర్చిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుత మరియు ప్రణాళికాబద్ధమైన భవిష్యత్ ప్రాజెక్టులు విశాఖపట్నంలో పోర్టు కనెక్టివిటీని మెరుగుపరుస్తాయని మరియు లాజిస్టిక్స్ ఖర్చులను తగ్గించగలవని ఎంపీ జీవీఎల్ నొక్కి చెప్పారు. లాజిస్టిక్స్‌పై స్టేక్‌హోల్డర్‌ల సమావేశాన్ని నిర్వహించినందుకు, విశాఖపట్నంలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంలో చొరవ తీసుకున్నందుకు ప్రతినిదులు ఎంపీ జీవీఎల్ నరసింహారావుకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో షిప్పింగ్ & లాజిస్టిక్స్, ఏపీ ఛాంబర్స్, సీ ఐ ఐ, వీ ఎస్ ఈ జెడ్, వీపీటీ & గంగవరం పోర్ట్ అధికారులు, NHAI ప్రతినిధులు, VASSIWA, VCBA, వైజాగ్ సీపోర్ట్, హెూబెల్ బెలోస్ కో, సత్వ CFS తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏసీఏ ఆవిర్భావ దినోత్సవము




మధురవాడ (విజయభాను న్యూస్) : ఏసీఏ 70వ ఆవిర్భావ దినోత్సవమును మహా విశాఖ 6 వ వార్డు పరిధి పీఎంపాలెం లోగల వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఏసీఏ వీడీసీఏ క్రికెట్ స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎసిఎ సెక్రటరీ గోపీనాథ్ రెడ్డి హాజరై స్టేడియం అవరణలో పతాకావిష్కరణ చేసి అనంతరం మొక్కలను నాటారు అలాగే ఎసిఎ యొక్క విశేషమైన 70 సంవత్సరాల ప్రయాణాన్ని సూచిస్తూ ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ప్లాటినం జూబ్లీ ఇయర్ లోగోను ఆవిష్కరించారు. అదే విధంగా భారత్‌కు తొలి టెస్టు కెప్టెన్, ఏసీఏ తొలి రంజీ కెప్టెన్ అయిన సీకే నాయుడు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గోపినాథ్ రెడ్డి మాట్లాడుతూ 70వసంతాల చరిత్ర కలిగిన ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ వేడుకలను ఎన్నో విజయాలతో దిన దిన అభివృద్ధి కార్యాచరణలతో నేడు ఘనంగా నిర్వహించుకుంటున్నాము అని పేర్కొన్నారు. ఎంతో మంది క్రికెట్ క్రీడాకారులు కృషి,ప్రముఖుల సహయ సహకారాలతో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ నేడు దేశవ్యాప్తంగా గర్వించదగిన స్థాయిలో నిలిచిందుకు సెక్రటరీ గా గర్వపడుతున్నానని తెలిపారు.

భారత క్రికెట్ జట్టు కి క్రీకెట్ పైన ఆసక్తి కలిగిన మరి కొంతమంది క్రీడాకారులను అందించేందుకు ప్రతి జిల్లా లో 18 టాప్-క్లాస్ గ్రౌండ్స్ నీ ఏర్పాటు చేస్తామని తెలిపారు. దినికి సంబందించి 11నుండి 15 సంవత్సరాల వయసు ఉండి క్రికెట్ క్రీడా పైన ఆసక్తి కలిగి అవకాశాలు కోసం ఎదురు చూస్తున్న ఎంతో మంది క్రీడాకారులను ప్రతి జిల్లా నుండి తీసుకువస్తామని అన్నారు. రెసిడెన్షియల్ అకాడమీలు, ఆంధ్రా ప్రీమియర్ లీగ్ ప్రారంభం, మహిళా టి20, మాజీ రంజీ ప్లేయర్‌లకు మద్దతుతో సహా కీలక అంశాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీఏ కార్యదర్శి ఎస్.ఆర్.గోపీనాథ్ రెడ్డి, విడిసిఏ కార్యదర్శి పార్థసారథి, సిఈఓ వెంకట శివారెడ్డి, విడిసిఏ ఉపాధ్యక్షులు ఎస్.ఎస్.ఆర్.కే ప్రసాద్, డి.సంజయ్, ఎఫ్ ఓ నవీన్ కుమార్, క్రీడాకారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS ., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com